

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం | 25 జూన్ 2025 | పేజీలు 8


# రైతుల ఇంట కూటమితో ఆనందం

- బర్లీ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి
- రైతుల ఖాతాల్లోకి 48 గంటల్లోపే నగదు జమ
- తొలివిడతగా రూ.100 కోట్ల నగదు విడుదల
- అచ్చెన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం చారిత్రాత్మకమని, మంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చూపిన చొరవతో రైతుల ఇంట ఆనందం వెల్లి విరుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పొగాకు కొనుగోలుకు సంబంధించి 273 కోట్లు విడుదలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తక్షణమే వంద కోట్లు విడుదల చేయడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి రైతులతో మంత్రి అచ్చెన్నను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ బర్లీ రైతులు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చిరస్మరణీయమన్నారు. కష్టాల్లో ఉన్న రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చిన భరోసా దేశచరిత్రలో రైతాంగానికి గుర్తుండిపోతుందన్నారు. ఏ ప్రభుత్వం తీసుకొని సాహసోపిత నిర్ణయం తీసుకొని అన్నదాతల ప్రభుత్వంగా చెరగనిముద్ర వేసింద న్నారు. రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన ఔదార్యం రైతుల కుటుంబంలో ఆనందపు సిరులు నింపిందన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేస్తు న్నామన్నారు. రైతులకు 48 గంటల్లోపు నగదును జమ

మిగతా 3లో

# భూకుంభకోణంలో ఫోర్జరీ నిజమే

- ఒంగోలు భూదందాలో అన్నీ నకిలీ డాక్యుమెంట్లు
- సంతకాలు, స్టాంపులు ఫోర్జరీ చేసినట్టు వెల్లడి
- ఫోర్జరీ నిజమని నిర్ధారించిన ఫోరెన్సిక్ ల్యాబ్
- భూదందా వెనుక ఓ మాజీ మంత్రి కుమారుడు
- రూ.4 కోట్ల స్థలంలో ఫోర్జరీ సృష్టించిన వైనం
- పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు



సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు భూకుంభకోణం నిజాలు బట్టబయలవుతున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో ఓ మాజీ మంత్రి తనయుడు సాగించిన భూ దందాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి.. వారు సృష్టించిన డాక్యుమెంట్లు ఫోర్జరీవి అని ఫోరెన్సిక్ ల్యాబ్ తేల్చేసింది. కనిపించిన చోటల్లా ఆక్రమించి నకిలీ పత్రాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కొనసాగిన భూ దందాపై సిట్ విచారణ ఓపెన్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ పెరుగుతుంది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒంగోలు నగరంలో చివరి మూడేళ్ళ నకిలీ డాక్యుమెంట్లతో ఓ మాజీ మంత్రి అనుచరులు, కుమారుడు కొనసాగించిన అక్రమ భూ దందా వ్యాపారం చిన్న విషయం కాదు. విలువైన భూములపై కన్నువేస్తే వాటిని భూయజమానితో బేరసారాలు చేస్తారు. విక్రయించేందుకు సిద్ధపడని యజమానులను కోర్టు కేసుల పేరిట బెదిరింపులు చేసేవారు. అప్పటికీ వారి దారిలోకి రాకపోతే ఆ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తమకున్న అనుచరగణంతో ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపులతో డాక్యుమెంట్లను సృష్టించే వారు. ఇలా ఒంగోలు పట్టణంలో కోట్లాది రూపాయలు

మిగతా 3లో

# జగన్‌వి రౌడీ, శవ రాజకీయాలు

**ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు - ప్రజల్లో నమ్మకం పెంచిన కూటమి ఏడాది సుపరిపాలన**

**మీడియాతో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కంది రవిశంకర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి శవరాజకీయాలకు తెరలేపుతుందని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఏపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ విమర్శించారు. నగరంలోని రవిప్రియ మాల్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వైసిపి ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. అమరావతి మహిళా రైతుల పట్ల సాక్షి ఛానల్‌లో వచ్చిన ప్రచారాలకు నిరసనగా పొదిలి జగన్ పర్యటనలో నిరసన కార్యక్రమాలు చేపడితే, మహిళలపై వైసీపీ కార్యకర్తలు

మిగతా 3లో

# గొప్పలు కాదు.. అభివృద్ధి చేయండి

మీడియాతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

3 లో...





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల


IOM & Sri Harshini's 30 Yrs EXCELLENCE IN EDUCATION
విద్యారంగంలో 30 సం॥ల సుధీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE, PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి
B.Tech :
+ CSE (Computer Science & Engineering)
+ CSE (Artificial intelligence)
+ CSE (Artificial Intelligence & Data Science)
+ CSE (Artificial intelligence & Machine learning)
+ ECE (Electronics & Communication Engineering)
+ IT (Information Technology)
MBA
MCA
A/C HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS
శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్
ONGOLE
B.SC :
+ Artificial Intelligence
+ Data Science
+ Quantum Technology
+ Computer Science
+ Biotechnology
+ Microbiology
+ Aquaculture
+ Chemistry
B.C.A, I B.C.A (DATA SCIENCE)
B.B.A I B.Com (Computers)
M.SC :
+ Computers
+ Chemistry
+ Physics
+ Mathematics
M.Com
Gorantla Ravi Kumar, Chairman
Smt. Gorantla Kavitha, Secretary & Correspondent
+ ONGOLE + YEDUGUNDLAPADU + MARTUR + ADDANKI
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 26 నుంచి వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వృద్ధులకు, వికలాంగులకు రేషన్ సరుకులు రేషన్ డీలర్ డోర్ డెలివరీ తప్పనిసరిగా చేయాలి అని తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో సి ఎస్ డి టి ఓంకార్ తహసిల్దార్ పద్మావతి అధ్యక్షతన మండల రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి 30 వ తేదీ వరకు 65 సంవత్సరాల నిండిన వృద్ధులకు వికలాంగులకు రేషన్ సరుకులను డోర్ డెలివరీ ఇవ్వాలని డీలర్లకు సూచించారు. వచ్చేనెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు మిగతా కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఆమె తెలిపారు. కావున కార్డుదారులు మీకు దగ్గరలో ఉన్న రేషన్ షాపులో ఎక్కడైనా రేషన్ పొందవచ్చు అని ఆమె అన్నారు. కార్యక్రమంలో చెరుకుపల్లి మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నా రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు త్రిపురం రవిచంద్రారెడ్డి తదితర డీలర్లు పాల్గొన్నారు.

## పెద్దకర్మలో గూడూరి ఎరిక్షన్‌బాబు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లల చెరువు మండల కేంద్రంలోని కమ్మ వారిపల్లె నందు టీడీపీ ఐటీ వింగ్ నాయకులు మేడికొండ శ్రీనివాసరావు తండ్రి మేడికొండ యోగయ్య పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్,చేకూరి సుబ్బారావు,మేడికొండ లక్ష్మణరావు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఐదు రోజుల ముందే రేషన్ పంపిణీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న రేషన్ పంపిణీ లో భాగంగా వృద్ధులు,వికలాంగులకు ప్రతి నెలలో ఐదురోజుల ముందే రేషన్ సరుకులను వారి ఇళ్లకే. వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు.తహసిల్దార్ వెంకటేశ్వరరావుమాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం వృద్ధులు,వికలాంగులకు నిత్యావసర సరుకులను ఐదు రోజులు ముందుగానే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి నెలా 1వతేదీకి ముందే వారికి రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ ప్రక్రియలో లోటుపాట్లు ఉంటే పర్యవేక్షణ జరుగుతుందన్నారు ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తేవాలన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన నారాయణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను కల్పిస్తూ అనేక విధాలుగా విద్యను ప్రోత్సహిస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు గాత్రం నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో నీ విద్యార్థులకు అయ్యప్ప సాయిరాం స్వీట్స్ అధినేత,టిడిపి నాయకులు గాత్రం నారాయణ రూ 5వేల విలువ గలిగిన నోట్ పుస్తకాలు,తదితర సామాగ్రిని విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తనకున్న దానిలో విద్యకు తోడ్పాటు నందించాలనే ఉద్దేశంతో పలు పాఠశాలలలో తన శక్తికి తగిన విధంగా నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు తదిత సామాగ్రిని అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖలీలుల్లా, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు,సామాజిక కార్యకర్త పసుపులేటి శివరామ ప్రసాద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి: జిల్లాపంచాయతీ అధికారి గొట్టిపాటి





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో ఐవి ఆర్ఎస్ కాల్స్ పురోగతి, ఇంటిపన్ను వసూళ్ళు,పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిపెట్టి నిర్లక్ష్యం విడనాడి భాద్యతగా పనిచేసి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను అధిగమించడానికి కృషిచేయాలని జిల్లాపంచాయితీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంను డిపిఓ ఆకస్మికంగా తనిఖీచేసి మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు సంబంధించి ప్రోగ్రెస్ రిపోర్టును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశమై మండలంలో అన్ని గ్రామాలలో స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు చలాన్ నమోదు,ఐవిఆర్ఎస్ కాల్స్ పురోగతి, ఇంటిపన్ను వసూళ్లు, కంప్యూటరీకరణ,పారిశుద్ధ్య నిర్వాహణ తాగునీరు వంటి అంశాలపై అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకదృష్టి పెట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు కల్పించాలని బాధ్యతగా పనిచేసి నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించి పనిచేయాలని అధికారులు కార్యదర్శులు నిర్లక్ష్యం విడనాడాలన్నారు. మండలంలోని డిజిపేట పంచాయతీ డంపింగ్ యార్డు పరిశీలించి పారిశుద్ధ్య నిర్వాహ ణపై గ్రామస్థులను విచారించగా పలువురు చెత్తబండి రావడం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో డిపిఓ గొట్టిపాటి వెంకటనా యుడు,ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య, ఇఓపిఆర్డీ యం.వి.రమణయ్య, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

## భూసార పరీక్షలు రైతుకు ఎంతో మేలు: ఏవో




కురిచేడు, మేజర్‌న్యూస్: రైతులు ఏ సీజన్లో చేపించుకోవాల్సిన భూసార పరీక్షలు ఆ సీజన్లో చేయించు కోవడం మంచిదని, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వాడినట్లయితే తక్కువ ఖర్చుతోటి అధిక దిగుబడి సాధించడంతోపాటు నేల సారవంతాన్ని కాపాడవచ్చునని మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. కురిచేడు మండలంలోని పొట్లపాడు, పడమర గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం లో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ 2025- 26 కు సంబంధించి ప్రకాశం జిల్లా నోటిఫైడ్ పంటలుగా వరి, కంది సజ్జ, ఎండు మిరప, మినుము, నువ్వులు, పత్తి, పంటలు ఎంపిక కాబడిందని తెలిపారు. రైతులు కట్టవలసినటు వంటి ప్రీమియం వరి పంటకు ఎకరాకు 860/-, కంది పంటకు 430/-, సజ్జ పంట కి 156/-, ఎండు మిరప కి 4500/-, మినుము కి 205/-, నువ్వులకి 180/-, ప్రత్తి పంట కి 2100/- రూపాయలు ఎకరాకు చెల్లించవలెనని తెలిపారు. ప్రీమియం చెల్లించాల్సినటువంటి రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి పంట సాగు పత్రం తీసుకొని దానితో పాటుగా పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోన్ తీసుకొని CSC సెంటర్‌కు వెళ్లి ప్రీమియం చెల్లించాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా కౌలు కి సాగు చేసేటటువంటి రైతులు అందరూ తప్పనిసరిగా గ్రామ రెవిన్యూ అధికారి దగ్గర నుండి పంట సాగు హక్కు పత్రం ( CCRC) తీసుకోవడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్లపాడు గ్రామ సర్పంచ్ జ్యోతి సుబ్బులు గ్రామ వ్యవసాయసహాయకులు, గ్రామం లోని రైతులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎంపిడివో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు మంగళవారం మండలంలోని పి, రాళ్ళపల్లి, గుడిపాటి పల్లి, వెలిగండ్ల తదితర సచివాలయాలను ఆయన సందర్శించారు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యల కోసం ప్రతిరోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు సచివాలయానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం రికార్డులను పరిశీలించారు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అసభ్య ప్రవర్తనపై ఉపాధ్యాయులకు అవగాహన





కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, అలాగే విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన పరచటం తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక ఎస్సై జె నాగరాజు మంగళవారం నాడు స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ 2 బి వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రధాన ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపిస్తూ అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని విద్యార్థులకు అందరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ మారుతున్న సమాజంలో కొంతమంది ఉపాధ్యాయులు కొన్ని వ్యసనాలకు బానిసలు కావడం, అలాగే విద్యార్థినీలలో అసాధారణ పెరుగుదల వల్ల వచ్చే మార్పుల కారణంగా కొన్నిచోట్ల ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడటం అవి పోలీస్ స్టేషన్లో దాకా రావటం జరుగుతు న్నాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు ఎం ఆర్ సి లు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట పైరుల ప్రాధాన్యతను రైతులు గమనించాలి: ఏవో బ్రహ్మారెడ్డి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పచ్చిరొట్ట పైరుల ప్రాధాన్యతను ప్రతి రైతు గమనించి,పచ్చిరొట్ట పైరుల సాగుపట్ల మక్కువ చూపాలని మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోనేటిపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట పైరులైన జీలుగ,పిల్లి పెసర, జనుము తదితర పైర్లు సాగు చేసి,అనంతరం భూమిలో కలయదున్ని భూమిని సారవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు.పచ్చిరొట్ట పైర్లు సాగుచేసిన యెడల, భూమిలోని పోషకాలు పైరులకు బాగా అనుకూలంగా ఉంటుందని ఆయన తెలిపారు.అదేవిధంగా మట్టి నమూనాలను కూడా తీసి పరీక్ష చేయించి వచ్చిన పరీక్ష రిజల్ట్ ప్రకారం రసాయనక ఎరువులను మోతాదు ప్రకారం వాడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కారంకి లక్ష్మీ ప్రసన్న,టి అఖిల,వీఏ ఏ లు ఎన్ శివకృష్ణ,వి యుగంధర్,రైతులు సిహెచ్ వీరాంజనేయులు, పానుగంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శిగా దత్తాచారి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శిగా గిద్దలూరుకు చెందిన షరాబు దత్తాచారిని నియమిస్తూ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లా సంఘాన్ని అభివృద్ధికి మరియు సంక్షేమం దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన దత్తాచారిని ఆదేశించారు. జిల్లా సంఘంలో స్థానం ఇచ్చిన అధ్యక్షుడు శ్రీనివాస రావు కు దత్తాచారి కృతజ్ఞతలు తెలిపారు. కుందుర్తి సీతారామాంజనేయులు ప్రధాన కార్యదర్శి ఇది మూడి రవి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డోజు విశ్వనాధాచారి. వర్కింగ్ ప్రెసిడెంట్. రాచర్ల శేఖర్ కోశాధికారి లు పాల్గొన్నారు.

# గొప్పలు కాదు.. అభివృద్ధి చేయండి

**సూపర్ సిక్స్ కాదు.. సూపర్ ఫ్లాప్ పాలన - ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదు**

**ప్రతి పథకంలో కోతలే, అర్హులకు మొండిచేయి - ఫ్రీ బస్సు, నిరుద్యోగ భృతి, మహాశక్తి పథకాలు ఎక్కడ**

**కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి - ఏపిలో పార్టీ బలోపేతమే లక్ష్యం**

**మీడియాతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూపర్ సిక్స్ కాదు, సూపర్ ఫ్లాప్ పరిపాలన.. గొప్పలు చెప్పుకోవడం మాని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి చేసి చూపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. మంగళవారం ప్రకాశం జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఒంగోలుకు విచ్చేసిన ఆమె సభాస్థలి పాటిబండ్ల గోపాలస్వామి కల్యాణ మండపంలో మీడియాతో మాట్లాడారు. ఏడాది కూటమి పాలనను విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో నడుస్తున్న కూటమి సర్కార్ ఏడాదిలోనే విఫలం



అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ కాదు, సూపర్ ఫ్లాప్ పాలన అంటూ విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. ప్రజలకు నమ్మకాన్ని వమ్ము చేశారు. ప్రతీ పథకంలో కోతలే, అర్హులకు మొండి చేయి తప్పడం లేదు. ఏడాదిలోనే కరెంట్ పెరిగిన కరెంట్ ఛార్జీలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. ఏపిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా జిల్లా పర్యటన చేపట్టినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్‌కి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్‌చార్జ్ గౌతు సత్యంధ్ర, గుంటూరు, తిరుపతి ఇన్‌చార్జ్‌లు శ్రీపతి ప్రకాశం, ఈదా సుధాకర్‌రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ బీర్ గౌష్, కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్, ఎస్ఎన్‌పాడు ఇంచార్జ్ విజేష్ రాజ్, పార్టీ నాయకులు ఉన్నారు.

## భూకుంభకోణంలో ఫోర్జరీ నిజమే

**మొదటి పేజీ తరువాయి** ఆ మాజీ మంత్రి కుమారుడు కనుసన్నల్లో వ్యవహారం నడిచింది. ఇదే సమయంలో ఒంగోలు భూ దందాపై నిజాలను నిగ్గుతెలించేందుకు సిట్‌ను ఏర్పాటు చేశారు. కానీ రాజకీయ ఒత్తిడిలతో పని చేయకుండానే బాధితులకు న్యాయం చేయకుండానే వ్యవహారాన్ని సద్దుమణిగించేశారు.

**గుట్టు విప్పిన ఫోరెన్సిక్ ల్యాబ్**

ఒంగోలు భూ కుంభకోణం కీలక మలుపు తిరిగింది. నకిలీ డాక్యుమెంట్లను పరిశీలించిన ఫోరెన్సిక్ ల్యాబ్ ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపు పత్రాల గుట్టును రట్టు చేసింది. ఒంగోలు జాతీయ రహదారి సమీపంలో కొప్పల్ రోడ్‌లో ఉన్న మూడెకరాల భూమిని విక్రయించేందుకు యజమానులు నిరాకరించారు. దీంతో మాజీ మంత్రి తనయుడు నాలుగు కోట్ల విలువైన భూమికి తమ గ్యాంగ్‌తో నకిలీ పత్రాలు సృష్టించాడు. దీంతో బాధితులు విచారణ సంస్థలను ఆశ్రయించగా భూమి వివాదంలో ఫోర్జరీ నిజమేనని ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్ధారించింది. సంతకాలు స్టాంపులు ముద్రలు అన్ని నకిలీవని తేల్చేసింది. వైసిపి ప్రభుత్వ అండతో భారీగా భూ కుంభకోణాలకు ఈ మాఫియా పాల్పడింది. అప్పటి మాఫియాకు సహకారం అందించిన పోలీసులు కూడా వంత పాడారు. కూటమి ప్రభుత్వ రావడంతో కొందరు తమ భూమిపై ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టారు. పత్రాల వాస్తవికతను నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించగా ఫోర్జరీ అని తేల్చింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇస్లాంబపేటకు చెందిన షేక్ గౌస్‌భాషా, షేక్ కరిముల్లా, భాగ్యనగర్‌కు చెందిన షేక్ ఖాదర్‌భాషా, శ్రీనివాసకాలనీకి చెందిన షేక్ రహమతుల్లా, షేక్ ఫైజుల్లా అయిదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒంగోలు భూ కుంభకోణంపై సిట్ విచారణను తిరిగి ప్రారంభించాలని బాధితులు కోరుతున్నారు.

## రైతుల ఇంట కూటమితో అనందం

**మొదటి పేజీ తరువాయి** చేస్తున్నామని తెలిపారు. దేశంలో మొట్టమొదటిసారిగా పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు త్వరితగతిన నగదును జమ చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి అచ్చెన్నను ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, మార్కెటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పర్చూరు నియోజకవర్గ రైతులు పాల్గొన్నారు.

## జగన్‌వి రౌడీ, శవ రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి** రాళ్లతో దాడులు చేయటం హేయమైన చర్య అన్నారు. అలాగే ఎన్నికలకు ముందు పల్నాడు జిల్లాలో వైనాట్ 175 అన్న జగన్ మాటలను నమ్మి బెట్టింగులకు పాల్పడి ఓడిపోయి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన వ్యక్తిని, ఏడాది తర్వాత పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో ఎటువంటి ర్యాలీలు నిర్వహించవద్దని, నేరుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని సూచనలు చేసినప్పటికీ, విచక్షణా రహితంగా వైసిపి కార్యకర్తను తొక్కుకుంటూ జగన్ కాన్వాయ్ వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళుతూ, ప్రమాదానికి గురైన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడం మర్చిపోయారన్నారు. అలాగే అదే కార్యక్రమంలో మరో కార్యకర్త గుండెపోటు వచ్చి మరణించారన్నారు. అతని కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. కేవలం బెట్టింగులకు, మహిళలను కించపరిచే వారిని, గంజాయి బ్యాచ్‌లను మాత్రమే జగన్ పరామర్శిస్తారా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం, మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌ల ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం వరుసగా అమలు చేస్తుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రం నుంచి అత్యధిక నిధులు తెచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థను గణనీయంగా మార్పు చేశారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, జనసేన నాయకులు వాసవి కాసు తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య హత్య కేసులో ఆగని వేట

**బోర్లగుంట వినోద్‌కుమార్ ఇంటిలో పోలీసుల సోదాలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు విచారణ వేగవంతంగా సాగుతోంది. సదరు కేసు విచారణ అధికారి ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, తాలూకా సిఐ విజయకృష్ణ, సిబ్బంది కలసి ఒంగోలు, కొప్పోలు రోడ్, డ్రీమ్ స్కూల్ దగ్గరలో ఉన్న బోర్లగుంట వినోద్ కుమార్ ఇంటిలో సోదాలు నిర్వహించారు. కేసు నిందితులకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, వారి మధ్య జరిగిన కమ్యూనికేషన్, కీలకమైన పత్రాలు, ఖాతాల పత్రాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, రికార్డింగ్స్ వంటి పలు అంశాలను అధికారులు పరిశీలించారు. ఇంకా కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలు, నిందితుల సంబంధాలు వెలుగులోకి తీసుకురావడంపై పోలీసులు దృష్టి సారించారు.











## రాష్ట్ర మంత్రులను కలసిన ఎంపి మాగుంట

**ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి పలు సమస్యలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులను కలిశారు. ముందుగా పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజను మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలపై మాట్లాడారు. మాగుంటతో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్‌బాబు ఉన్నారు. అనంతరం హౌసింగ్, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్‌ను కలిశారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి పలు విషయాలు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌ని, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు మాట్లాడారు.

## పొగాకు కొనుగోలు కేంద్రాలు పెంచాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలన్నారు. సీఎం యాప్‌లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలో మూడు కేంద్రాలలో బ్లాక్ బర్లీ కొనుగోలు కొనసాగుతుందని, వీటిని ఎనిమిది కేంద్రాలకు విస్తరించాలని అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని మార్క్‌ఫెడ్ ఏడిని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుందని, దీనిని 50 మెట్రిక్ టన్నులకు పెంచేందుకు ప్రతిపాదన తయారు చేయాలని సూచించారు. సీఎం యాప్ లో ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరుకు చెందిన రైతులు సుమారు 3 వేల మంది రిజిస్టర్ అయినారని, వీరి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ వీక్షణ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్యాంసున్, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పది రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యల బారిన పడే చిన్నారుల గుర్తింపుతో పాటు ఆధార్ కార్డుల రిజిస్ట్రేషన్, బడి వయసు పిల్లలు అందరూ బడిలో ఉండేలా తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. యాప్‌లో పొందుపరచిన వివిధ ప్రమాణాల ప్రకారం వల్నరబుల్ చిన్నారుల గుర్తింపు ప్రక్రియను 10 రోజుల్లోగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్ళలోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వల్నరబుల్ పిల్లల వివరాలను ఇందులో నమోదు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిఇఓ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిపిఓ దినేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మనాయక్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ, ఎంపీడీవోలు, సిడిపివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, మహిళా సంరక్షణ



## డిఏవోగా సిహెచ్.భారతి

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ భారతి జిల్లా కలెక్టర్ జే వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న భారతి సాధారణ బదిలీపై బాపట్ల జిల్లా కు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ శాఖ అధికారులు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## సిపివోగా ఎ.షాలెంరాజు



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా ప్రణాళిక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ. షాలెమ్ రాజు జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. పూర్వపు సిపిఓగా పనిచేసిన కె శ్రీనివాసరావు విశాఖపట్నం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న షాలెమ్ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రణాళికశాఖలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 9 మంది ఐఐఐటి కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మాచర్ల మోహన రావు సోమవారం తెలి పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 మంది విద్యార్థినీ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సారానికి గాను ప్రకటించిన ఐ ఐఐటి సీట్లు పొందిన విద్యార్థులు మూడు క్యాంపస్ లలో లభించాయన్నారు. నూజివీడు క్యాంపస్ కు జీ తేజస్విని ఎంవీఎస్ మౌనిక పి కుసుమ శ్రీదీప్తి నాగ కౌసల్య,ఒంగోలు క్యాంపస్ కు వి,మేఘన వి లక్ష్మణ్ ఎం జ్వలిత,ఆర్ కె వ్యాలీ క్యాంపస్ కు వి.శృతిహాసిని,యల్ సుశైలిలు సీట్లు పొందినట్లు ఆయన తెలిపారు.సీట్లు పొం దిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్య యులు మాచర్ల మోహన రావు, ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ పి దుర్గాదేవి, సర్పంచ్,ఎంపిటిసి, పెద్దలు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట్ మురళి అధికారులు సూచించారు. మార్క్ ఫెడ్ వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఇచ్చిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ బల్లి పొగాకు ప్రభుత్వమే ఒంగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులకు తెలియ పరచాలన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్లు నమోదు వేగంగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకి 30 మెట్లు మాత్రమే ఒంగోలు జరుగుతుందని 50 మెట్రిక్ టన్నులు పెంచేందుకు ప్రతిపాదన తయారు చేయాలన్నారు. సీఎం యాప్ లో ఇంకొల్లు యద్దనపూడి మార్టూరు కు చెందిన రైతులు 3000 మంది రిజిస్టర్ అయ్యారని వారికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మ్యాపింగ్ చేయాలన్నారు. నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయించామన్నారు. ఈనెల 24 నుండి 28 వరకు 97 మందికి కొనుగోలు అవకాశం కల్పించామన్నారు. వారు అప్పుడు మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలు తీసుకు రావాలన్నారు. తీసుకు రానీ ఎడల మ్యాన్యువల్ గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని మార్క్ ఫెడ్ అధికారులకు సూచించారు. ఈ వీక్షణా సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి సారిగా పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రూ.273.17 కోట్ల నిధులు మంజూరు అంగీకరించిందని ఆ మొత్తంలో తక్షణమే 100 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు రైతులు ఖాతాలో జమవుతుం దన్నారు. వచ్చే సంవత్సరం జిల్లాలో ఎక్కడా కూడా బ్లాక్ బరలి పొగాకు సాగు చేయకుండా ప్రత్యనాయ చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా పో ఆపరేటివ్ అధికారి శ్యాంసున్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు అండగా కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తామని, మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కాల్వను పూడ్చడానికి వేసిన రాళ్ళను తొలగించాలంటూ చేపల వేట నిలిపివేసి ఆందోళన నిర్వహిస్తున్న 9 గ్రామాలలోని మత్స్యకార ప్రతినిధులను కలెక్టర్ పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాలలోని మత్స్యకారుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మత్స్యకారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామ న్నారు. ఈపురు పాలెం కాల్వ సముద్రం లోకి కలిసే చోట చేపల వేట నిషేధం ప్రకటించక ముందు ఎలా ఉందో ప్రస్తుతం నీటి ప్రవాహం సాగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటించారు. 2,500 బోట్లపై 20 వేల కుటుంబాలు ఆధారపడి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ దారిని మళ్లించడానికి ఒక వ్యక్తి 500 టన్నుల ఇసుకను తొవ్వారని చెప్పారు. దీంతో పడవల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. ఈపురుపాలెం కాల్వను పూడ్చడంపై విచారించి బాధ్యులపై చర్య తీసుకోవాలని మత్స్యకార ప్రతినిధులు రాజశేఖర్, నాగార్జున, ఆర్ ఎం శీలం కోరారు. కొందరు వ్యక్తులు స్వలాభం కొరకు తీర ప్రాంతాలను ఆక్రమిస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కు మత్స్యకార ప్రతినిధులు వినతి పత్రాలను అందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, అనుబంధ శాఖల అధికారులు, మత్స్యకార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: అక్రమణకు గురైన దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో దేవాదాయ, మైనారిటీ సంక్షేమ భూముల పరిరక్షణకు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ప్రభుత్వం నిర్ణయించి ందని, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆక్రమణకు గురైన దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన భూముల సర్వే చేపట్టడమైనది ఆయన తెలిపారు. ఈ సర్వేలో బాపట్ల పట్టణం లో బావన్నారాయన స్వామి గుడికి సంబం ధించి 6 ఎకరాల 62 సెంట్లు, శ్రీ ఈస్టన్ చౌల్ట్రీ కి సంబంధించి 28 సెంట్లు స్థలము ఆక్రమణ గురి అయిందని ఆయన తెలిపారు. పర్చూరు మండలంలో శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి టెంపుల్ సంబంధించి 4 ఎకరాల 71 సెంట్లు, చీరాల మండలంలో శ్రీ మదన గోపాల స్వామి ఆలయానికి సంబంధించి 5 ఎకరాల 36 సెంట్లు, భట్టిప్రోలు మండ లంలో శ్రీ విఠలేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి 97 సెంట్లు, భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. ఈ ఆక్రమించిన స్థలంలో పక్కా గృహాల నిర్మాణం జరిగిందని దేవాదాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. స్థలాలను ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్న వారిని పిలిపించి కార్డు ధర మేరకు లేక లీజు కు తీసుకొని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏడి దేవదాయ శాఖ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు మండలంలో శ్రీ సోమశేఖర్ స్వామి దేవస్థానం సంబంధించి 222 ఎకరాల 89 సెంట్లు, భట్టిప్రోలులో శ్రీ నరేంద్ర స్వామి దేవస్థానానికి సంబంధించి 62 ఎకరాల 31 సెంట్లు, బట్టిప్రోలు లో శ్రీ వరదరాజు స్వామి దేవస్థానం సంబంధించి 81 ఎకరాల 42 సెంట్లు ఆక్రమణకు గురైన యని, స్థలంలో రైతులు సాగు చేసుకుం టున్నారని దేవాదాయ శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సూర్య ప్రకాష్ రావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, పురపాలక సంఘ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి దోర్నాల బాల, బాలికలు ఎంపిక

దోర్నాల, మేజర్‌న్యూస్ దోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్ద దోరణాల నందు గత సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి దరఖాస్తు చేసుకొని ఉన్నారు. జూన్ 23వ తేదీన సాయంత్రం విడుదల చేసినటువంటి త్రిబుల్ ఐటీ సెలక్షన్ లిస్టులో ఆరుగురు విద్యార్థి, విద్యార్థులు ఈ పాఠశాల నుండి "ట్రిపుల్ ఐటీ కి" ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పల్లికోన శ్యాం ప్రసన్నతాంజలి మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.త్రిబుల్ ఐటీ సాధించిన టువంటి విద్యార్థి ,విద్యార్థుల వివరాలు . షేక్ బషీర్, షేక్ మహమ్మద్ మాజ్, షేక్ చాందిని, షేక్ అస్మత్, ఎం.వి. దిలీప్ కుమార్, షేక్. బాజీ వలి ఈ ఆరుగురు బాల బాలికలను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పి. ప్రసన్నతాంజలి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. అభినందన వెల్లువ . ఈ సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఎస్. ప్రసన్న తాంజలి. మాట్లాడుతూ...ట్రిపుల్ ఐటీ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ ఎస్. అనసూయ దేవి, షేక్ .రహమత్, డి. పోలయ్య, జి విజయ మాణిక్యం, వి. నాగమూర్తి, కే. కిరణ్ కుమార్,ఎం. మీటే నాయక్, టి. వెంకట శివ, కె.శిరీష రాణి, పి .రామా నాయక్, కే.ఆవులయ్య, ఎం. మహాదేవి , ప్రసాద్ ,అనిత మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలసిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేఎస్ జవహర్ ను యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. పేదల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. టిడిపి నాయకులు మానుకొండ శివప్రసాద్, బట్టు ప్రవీణ్, చంద్రశేఖర్, శివ తదితరులు పాల్గొని రాష్ట్రంలో గిరిజనుల దళిత సమస్యలు, పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రభుత్వం నుండి రావాల్సిన నగదు విడుదల చేయించి వారికి న్యాయం చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ల ద్వారా కేసుల పురగతికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కార మార్గం చూపుతానని పేదల అభ్యున్నతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



పంగులూరు,మేజర్‌న్యూస్: సాధారణ తనిఖీలలో భాగంగా జె.పంగులూరు

మండలంలోని పలు పోలింగ్ కేంద్రములను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,(కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ (ప్రాజెక్ట్), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సిహెచ్. విజయ జ్యోతి కుమారి, మండల తహశీల్దార్ పి.శింగారావుతో కలసి పరిశీలించారు. ముప్పవరం గ్రామంలోని 235,236,237 పోలింగ్ స్టేషన్లు, కల్లంవారిపాలెంలోని 216 పోలింగ్ కేంద్రం, 217,218,219 బూధవాడ పోలింగ్ కేంద్రం, చందలూరు 250,251,252 పోలింగ్ స్టేషన్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి మాట్లాడుతూ 1200 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్‌ల వద్ద కొత్తగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు .చందలూరు పోలింగ్ కేంద్రము 251 లో పెచ్చులూడుచున్నందున ప్రత్యామ్నాయంగా పక్క ఉన్న బిల్డింగ్ పరిశీలించి ప్రత్తిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సింగారావు, వీఆర్వోలు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఈఓను ఘనంగా సత్కరించిన హాబీబుల్లా బేగ్



పొదిలి, మేజర్‌న్యూస్: నూతన డిప్యూటీ డిఈఓగా నియమితులైన పొదిలి మండల విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓగా బాధ్యతలు చేపట్టిన మామిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి అన్యాయం జరగకుండా ప్రత్యేకంగా స్కూల్స్ హాస్టల్స్ తనిఖీలు చేస్తామని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రబ్బాని మౌలానా, ఏ.జి.పి షబ్బీర్, గౌసు, ముల్లారబ్బాని పాల్గొన్నారు.

## నవోదయ కోచింగ్ సెంటర్లను తనిఖీ చేసిన ఎంఈవోలు



కంభం మేజర్‌న్యూస్: మండలంలో నవోదయ కోచింగ్ సెంటర్లను, పాఠశాల సమయంలో నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈవోలు మల్యాద్రి, శ్రీనివాసులు హెచ్చరికలు చేశారు.పట్టణంలో నిర్వహిస్తున్న పలు కోచింగ్ కేంద్రాలను మంగళవారం ఎంఈవోలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పేరు నమోదయ్యి, అనధికారికంగా నవోదయ కోచింగ్ సెంటర్లలో అభ్యసిస్తున్న పలువురు విద్యార్థులను అధికారులు గుర్తించారు. పాఠశాల వేళల్లో కోచింగ్ కేంద్రాలను నిర్వహించకూడదని, నవోదయ కోచింగ్ సెంటర్లు నిర్వహించేందుకు వారికి అనుమతులు లేవని అన్నారు.అలాగే అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలకు హాజరు కాని విద్యార్థులకు హాజరు పట్టీలో ఆబ్సెంట్ వేయాలని, లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## శక్తి యాప్‌ను ఆయుధంగా ఉపయోగించాలి: సిఐ



చీరాల మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మహిళా డిగ్రీ కళాశాలలోని 200 మంది విద్యార్థినిలకు శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు ఇతర మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వన్ టౌన్ సిఐ సుబ్బారావు హాజరై మాట్లాడారు. గుడ్ టచ్ గురించి, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలకు, విద్యార్థినిలకు అత్యంత ఉపయుక్తంగా ఉండే శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు వారి మొబైల్ ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ ఎస్.ఐ రాజ్యలక్ష్మి, చీరాల సబ్ డివిజన్ శక్తీ బృందం, కళాశాల ప్రిన్సిపల్ మురళి, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నివాస పెయింట్ షాపు సందర్శించిన సినీనటి



మార్టూరు, మేజర్‌న్యూస్: కొణిదెన రోడ్డులో శ్రీ శ్రీనివాస పెయింట్స్ షాపును సినీనటి అనన్య సందర్శించారు. ఏషియన్ పెయింట్స్ బృందంతో కలిసి ఆమె కార్యక్రమంలో పాల్గొన్నారు.షాపు యజమాని కే సురేంద్ర బాబు వారికి ఘన స్వాగతం పలికారు.ఆమెను చూసేందుకు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ చంద్రమౌళి, టి అమర్నాథ్ రెడ్డి, ఏరియాల్ మేనేజర్ నాగప్రజ్వాల్, సూర్య ప్రకాష్ రెడ్డి, పున్నారెడ్డి, డి సుబ్బరాజు, షేక్ ఖాసింలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొత్త జోష్

- వైఎస్ షర్మిల రాకతో యువతలో ఉత్సాహం
- ఒంగోలులో గ్రాండ్ వెల్‌కమ్ పలికిన పార్టీ క్యాడర్
- ప్రకాశంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకరావాలి: వైఎస్ షర్మిల





ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు పర్యటన విజయవంతం అయ్యింది. ఆమె రాక పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్‌ను నింపింది. నగరంలోని పాటిబండ్ల గోపాల స్వామి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైయ్యారు. ఈ క్రమంలో రోడ్డు మార్గాన దక్షిణ బైపాస్ నుండి నగరంలోకి వచ్చిన షర్మిల రెడ్డికి జిల్లా నేతలతో పాటు ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ షేక్ సైదా పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. చర్చి సెంటర్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడ నుండి సభా స్థలికి చేరుకున్నారు. కార్యక్తలతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు సభలో మాట్లాడారు. అనంతరం షర్మిల మాట్లాడారు. భవిష్యత్తు మనదే, కష్టపడి పని చేయాలని వైఎస్ షర్మిల క్యాడర్‌కు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి క్యాడర్ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# షర్మిల విస్తృతస్థాయి సమావేశానికి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఒంగోలులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్. షర్మిల విస్తృతస్థాయి సమావేశమునకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్.సైదా ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్. మహబూబ్ వలి మరియు మండల పార్టీ అధ్యక్షులు షేక్. హుస్సేన్ ఆధ్వర్యంలో తర్లుపాడు మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్.మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఆరోగ్యశ్రీ, ప్రాజెక్టుల నిర్మాణం, రుణమాఫీ, వంటి వాటిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో ప్రవేశపెట్టిందని కాబట్టి మరలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే ఈకేవైసీ తప్పనిసరి

దర్శి మేజర్ న్యూస్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే పథకాలు అందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని, ఆ పథకాలను రైతులు సద్వి నియోగం చేసుకొని పంటలు సాగు చేసుకోవాలని దర్శి ఏడిఏ కె.బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని బసిరెడ్డిపల్లి, చందలూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాలాజీ నాయక్ పంటల సాగుకు ముందుగా పొలాల్లో మట్టి నమూనాలు చేయించి భూసార పరీక్షలు చేయించి వాటికి అనుగుణంగా పంటల సాగు చేస్తే చీడ పీడలను నివారించవచ్చని, అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలిపారు. ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఎరువులు పురుగుమందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసుకుంటే భూసారం పెరుగుతుందని, భూమిని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారి కె. రాధ మాట్లాడుతూ రైతులు ప్రధాన పంటకు ముందుగా పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ, పిల్లిపెసర, మినుము తదితర విత్తనాలను ఎకరానికి 10 కేజీల చొప్పున చల్లుకొని 45 రోజుల తర్వాత దుక్కిలో దున్నుకోవడం వలన సూక్ష్మ పోషకాలు అధికమై పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇంచార్జ్ మూర్తియ్య ప్రకృతి వ్యవసాయంలోని కషాయాలు, 21రకాల విత్తనాలతో తయారుచేసిన పిఎండిఎస్ కిట్లు వేసుకోవాలని, ఇంటి ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు కిచెన్ గార్డెన్ లు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం వై.నాగభూషణం, వ్యవసాయ విస్తరణాధికారి శోభారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రకాంత్, ఐ సి ఆర్ పి లు ఆర్. సుధీర్, జె. వీ.రమణమ్మ, రైతులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటీకి పతకమూరు విద్యార్థులు ఎంపిక

దర్శి,మేజర్‌న్యూస్: మండలంలోని పత కమూరు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. గుడిపాటి వెంకట పవిత్ర, చలువాది మోహనలక్ష్మి ఇడపల పాయ ఒంగోలు క్యాంపస్లకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జి చంద్రమోహన్ తెలిపారు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను విద్యా కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి గ్రామ సర్పంచ్ యం.వెంకటరెడ్డి పిడి సోము అంజిరెడ్డి ఉపాధ్యాయులు గ్రామస్తులు సహచర విద్యార్థులు అభినందించారు.





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## బ్యాటరీ సైకిళ్ల కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: నెల్లూరు అలింకో సంస్థ సహకారంతో 80 శాతం వికలత్వం కలిగిన దివ్యాంగులు అందజేస్తున్న త్రీవీలర్స్ మోటారుసైకిళ్ల కోసం చీరాల నియోజకవర్గంలో అర్హత కలిగిన దివ్యంగులు దరఖాస్తు చేసుకోవాలని చీరాల టీడీపీ దివ్యాంగుల విభాగం ప్రతినిధి బొందు గుర్రన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు చేతులు పని చేస్తూ నడుముక్రింది భాగం పనిచేయని దివ్యాంగులు, సదరం సర్టిఫికెట్, తదిర వివరాలతో కూడిన దరఖాస్తులను అందజేయాలని కోరారు. అదేవిధంగా వినికిడి లోపంతో బాధపడే 60 ఏళ్లు దాటిని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరిలో అర్హులైనవారికి ఎమ్మెల్యే మాలకొండయ్య చేతుల మీదగా బ్యాటరీ చార్జింగ్ ట్రై సైకిల్స్ అందజేస్తారని గుర్రన్న తెలిపారు. పూర్తి వివరాలకు 98853 37078 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

## కుచ్చళ్లపాడులో పొలంబడి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఖరీఫ్ వరిసాగు లో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలియజేశారు. మంగళవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా కుచ్చెళ్లపాడు గ్రామంలో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసుకున్న తర్వాత పేద పద్ధతి ద్వారా విత్తనాలు విత్తుకోవాలన్నారు. అదేవిధంగా మొలక శాతాన్ని కూడా ఎప్పటికప్పుడు రైతులు పరీక్షించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచనల మేరకు పంటలను సంరక్షించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వరి సాగు,వెద పద్ధతిపై రైతులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వివిఎ జీవమని,రైతులు సోమరౌతు బ్రహ్మం,సోమరౌతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పల్లపట్ల, ముత్తుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



నిజాంపట్నం, మేజర్ న్యూస్,: మానవాళి మనుగడ సాధించాలి అంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని వ్యవసాయ అధికారి సిహెచ్. విజయ రాజు అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పల్లపట్ల, ముత్తుపల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విచ్చలవడిగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటం వలన భూమి సారం కోల్పోయి కాలుష్యానికి గురి అవుతుందన్నారు. మరియు రాబోయే సీజన్ దృష్టిలో పెట్టుకుని విత్తనాలు, ఎరువులు, సిద్ధం చేశామన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ పథకం కింద 68 56 మంది రైతులకు అర్హత ఉన్న వారిని ఎంపిక చేసావ్ అన్నారు. పంటల బీమా పథకం విత్తన శుద్ధి మరియు పచ్చి రొట్టె ఎరువుల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ఆర్టీసీ ఉద్యోగులపై ఉందని జిల్లా ఇన్చార్జి ప్రజారవాణాధికారి విమల అన్నారు. అద్దంకి ఆర్టీసీ డిపో, బస్టేషన్ పరిసరాలను ఆమె మంగళవారం ఉదయం తనిఖీ చేశారు. బస్టేషన్ పరిధి లోని దుకాణాలు, వాటి ద్వారా వస్తున్న ఆదాయం, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్టేషన్ ఆవరణ ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మరమ్మతులకు గురైన భవనాలకు రంగులు వేసి ఆకర్షవంతంగా తయారు చేయాలన్నారు. కాగా బాపట్ల జిల్లా ప్రజారవాణాధికారిగా సామ్రాజ్యం నియమితులయ్యారని, వారం రోజులో ఆమె బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని చెప్పారు. అద్దంకి డిపో నుంచి శ్రీశైలం, హైదరాబాద్ సర్వీసులకు మంజూరు అయిన కొత్త బస్ లకు ఇంకా పర్మిట్లు రాలేదని, అవి వచ్చిన తరువాత ప్రారంభించనున్నట్లు డిపో మేనేజరు వెల్లడించారు. సహాయ డిపో మేనేజరు మహబూబీ తదితరులు పాల్గొన్నారు.

# యార్డులో రూ 6.50 కోట్లతో అభివృద్ధి పనులు

◆ ఏఎంసి చైర్మన్ జె.వి.పూర్ణకుమారి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనార్ధం రూ 6.50 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నూతన పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి తెలియజేశారు. వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇసుక డంప్ చేసి మార్కెట్ యార్డ్ ఆవరణను చిన్నాభిన్నం చేశారన్నారు. ఇసుక నిల్వ చేసిన దానికి రూపాయి ఆదాయం రాకపోగా యార్డ్ ప్రహరీ గోడలు సైతం దెబ్బతిన్నాయన్నారు. గత పాలకవర్గంలో నిధులు ఉన్న ఎటువంటి అభివృద్ధి చేయలేదని తమ పాలకవర్గం రైతుల ప్రయోజనాల కోసం పాటుపడుతుందన్నారు. ఎమ్మెల్యే ఆనంద బాబు సహకారంతో యార్డులో రూ 6:30 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుందని ఆమె వివరించారు రూ 15 లక్షల వ్యయంతో యార్డు కార్యాలయానికి సిసి రోడ్డు నిర్మాణం,ఆరు లక్షల రూపాయల తో డ్రై ఫ్లాట్ ఫామ్ నిర్మాణం,రూ 4.7 కోట్లతో వేమూరు, భట్టిప్రోలు యార్డుల్లో గోదాముల నిర్మాణం,రూ 42 లక్షలతో వివిధ మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా యార్డ్ పరిది .లో ఏర్పాటుచేసిన చెక్పోస్టులు పనితీరు బాగాలేదని వాటిని మెరుగుపరచటంతో పాటు మరో రెండు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన రూపొందించడం జరిగిందన్నారు. రైతు శ్రేయస్సు ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుం దని చైర్మన్ పూర్ణ కుమారి తెలియజేశారు. సమావే శంలో కార్యదర్శి ఆంజనేయ సింగ్, సిబ్బంది ఉన్నారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ కళాశాలకు గుర్తింపు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత ప్లస్ కళాశాల విద్యార్థులు మంచిప్రతిభ కనబరచి జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చినందుకు అధ్యాపకులకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి అన్నారు. మంగళవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులతో సమావేశమై పాఠశాలలో నూతనంగా నమోదు అవుతున్న విద్యార్థులు అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రవేశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పార్ధసారథి మాట్లాడుతూ మన పాఠశాల ప్లస్ కళాశాలకు ప్రజలలో మంచి నమ్మకం ఏర్పడి ప్రవేశాలకు అధికంగా విద్యారు ్ధలు వస్తున్నట్లు పాఠశాలకు ప్లస్ కళాశాలకు సంభందించి విద్యార్థులకు ప్రభుత్వం అంది స్తున్న స్టడీమెటీరియల్ వసతులతో పాటు అవస రమైన పక్షంలో తమ స్వంతఖర్చుతో పాఠశాల అభివృద్ధి విద్యార్థుల వసతులకు సహకారం అం దిస్తామని ఈవిద్యా సంవత్సరలో మరింత మెరు గైన ఫలితాలు సాధించడానికి అధ్యాపకులు కృషి చేయాలని విద్యార్థులు బాగాకష్టపడి చదివి కె.వి. నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్ర మంలో కదిరి పార్ధసారథి, ప్రధానోపా ధ్యాయుడు బి.ప్రసాద్,పియంసి ప్రతి నిధులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాలను కలిగి ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థి దశలో మంచి లక్ష్యాలను కల్గి ఉండా లని వాటి కోసం అకుంటిత దీక్షతో అహర్నిశలు కష్టించి సాధించాలని ప్రముఖ సైకాలజిస్ట్(కె.ఎల్.యూ) డాక్టర్ ఏ. విజయ రత్నం సూచించారు. మంగళవారం స్థానిక శ్రీఏ.బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలన– మత్తు రహిత సమాజం మన లక్ష్యం అనే అం శం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి రవి చంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ. విజయ రత్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని తద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని హితవు పలికారు. విద్యార్థి దశలో మంచి లక్ష్యా లను కల్గి ఉండాలని వాటి కోసం అకుంటిత దీక్షతో అహర్నిశలు కష్టించి సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ కౌన్సిలర్ పి విజయ కుమార్ విద్యార్థులచే మత్తు రహత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ బుజ్జిబాబు, ఎన్ సి సి ఆఫీసర్ కె బాలాగురవయ్య, రసాయన శాస్త్ర విభాగ అధిపతి బి. కోటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతార సిబ్బంది విద్యార్థిణీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఐఐటి సీట్లు సాధించిన చెన్నారెడ్డిపల్లి విద్యార్థులు



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి, ఉన్నత పాఠశాల, విద్యార్థులు నిన్న ప్రకటించిన ఐఐఐటిఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నారెడ్డి పల్లె విద్యార్థులు జి. వి.లీల నూజివీడు లోను,కె.శశిప్రియ, ఆర్.కె వల్లి( ఇడుపులపాయ) లోను సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎమ్. బాలరాజు ,పూ ర్వ ప్రధానో పాధ్యాయులు శ్రీ వై. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు ఒ.వి రవిశేఖర్ రెడ్డి, ఒ. నరసింహా రావు, పి. కోటిమోహన్,వి. వి. హెచ్ హేమలత, చంద్రశేఖర్ రెడ్డి,రమేష్, కిషోర్, అచ్చయ్య, వీరబ్రహ్మం, అభినందించారు. అలాగే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జి.శోభారాణి, ఎ. శంకర రెడ్డి, బి. సుజాత, డి. హేమలత విద్యార్థుల విజయాలను తెలుసుకొని అభినందించారు.

## ఇరువురు వ్యక్తులు ఘర్షణ

### వైద్యశాలలో వ్యక్తి మృతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అనుమానంతో ఓ వ్యక్తి,మరో వ్యక్తిపై దాడి చేయడంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ క్షతగాత్రుడు మృతి చెందిన సంఘటన భట్టిప్రోలులో చోటు చేసుకుంది. భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలి పిన వివరాల ప్రకారం వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన స్నేహితులైన ఇరువురు బద్ధ శత్రువు లుగా మారారని ఆయన తెలిపారు. జంపని సురేష్ బాబు(38)అనే వ్యక్తి అతని స్నేహితుడైన చాగలమర్రి రత్నబాబు భార్యతో అక్రమ సంబంధం నడుపుతున్నట్లు రత్నబాబుకు అనుమానం ఉన్నదని ఈ నేపథ్యంలో పలుమార్లు జంపని సురేష్ బాబును హెచ్చరించడం కూడా జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరువురు వేరువేరు పనులపై భట్టిప్రోలు వచ్చిన నేపథ్యంలో సోమవారం రాత్రి రత్నబాబు కత్తితో జంపని సురేష్ బాబు పై విచక్షణ రహితంగా దాడి చేశాడు. క్షతగాత్రున్ని108 వాహనం ద్వారా రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా,అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలు పొందుతూ జంపని సురేష్ బాబు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య జంపని పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేర వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శివయ్య తెలిపారు. మృతునికి భార్య,కుమారుడు,కుమార్తె లు ఉన్నారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ: ఏఓ మధుబాబు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్:రాష్ట్రప్రభుత్వం 50శాతం రాయితీపై జనుము,జీలుగ,పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రంలో సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు రైతులకు సూచించారు. మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం మండలంలోని పెదరాజు పాలెం,కంభంపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు భూమిలో వేసి పూతకు వచ్చినదశలో దున్నినట్లయితే భూమి సారవంతంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అందించనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంభందించి ఈకెవైసి అప్లేట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు అందజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రైతులకు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు,ఎఇఓ శ్రీనివాసులు,వ్యవసాయ సిబ్బంది ఐ.అఖిల్ బాబు, యం.రవిరాజశేఖర్, షేక్ ఖాసిం,రాజశేఖర్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన దేవాలయ భూములపై చర్యలు తీసుకోవాలి: తహసీల్దార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి, హనుమంతుని పాడు మండలం లోని దేవాదాయ ధర్మదాయ శాఖ కు సంబంధించిన భూములు అన్యాక్రాంతమైన వాటిని రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని దేవాదాయ శాఖ పేరు మీద ఆ భూములను ఆన్లైన్ నమోదు చేయాలని కనిగిరి తహశీల్దార్ ఏ రవి శంకర్ ,హనుమంతుని పాడు తాహసిల్దార్ లను కనిగిరి ఈవో శ్రీగిరిరాజు నరసింహ బాబు ఆధ్వ ర్యంలో ఈవోల ప్రతినిధిల బృందం ఈదుల చెన్నకేశవరెడ్డి, శివశంకర్, శ్రీనివాస్‌బాబు, కొండారెడ్డిలు మంగళవారం కలిసి దేవాదాయ శాఖ భూముల వివరాలను రెవిన్యూ అధికారులకు అందజేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు కొన్ని అన్యాక్రాంతమయ్యాయని వాటిని విచారణ నిర్వహించి తగు చర్యలు చేపట్టాలని, దేవాలయ భూములు దేవాదాయ శాఖ పేరు మీద ఆన్లైన్లో నమోదు చేయాలని దేవాదాయశాఖ అధికారులు కనిగిరి తాహసిల్దార్‌ను కోరారు. దేవాదాయ శాఖ అధికారులు ఇచ్చిన సర్వే నెంబర్లను పరిశీలించి తగు చర్యలు చేపడతామని కనిగిరి తాహసిల్దార్ రవిశంకర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యడవల్లి మాజీ సర్పంచ్ నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బ్రాహ్మణ సంఘ రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ బ్రాహ్మణ సంఘ నాయకులు సాధు చలపతిరావు, ఆర్యవైశ్య నాయకులు కొలిపర్తి మారుతీ కుమార్, పూజారులు రావినూతల రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్ళ పాడు, చినఅలవలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా తక్కెళ్లపాడు గ్రామ పరిధిలోని బత్తాయి తోటలను పరిశీలించారు. ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ పంటలను పరిశీలించి బత్తాయి తోటలో కలుపు ఎక్కువగా ఉందని, తద్వారా రసం పీల్చే పురుగులు ఎక్కువగా వస్తాయని అందుకని కలుపు నివారణ చేపట్టాలని కోరారు. అలానే కాయ పగులు గమనించి దాని నివారణకు బోరాన్ చెట్లకు అందించాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పశువైద్యాధికారి కె రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పసుపు బీమా పథకమును సద్వినియోగం చేసుకోవాలని దాని ద్వారా గేదెలకు ప్రమాద శాతం మరణించినట్లయితే 85% క్లైమ్ వర్తిస్తుందని తెలిపారు.గొర్రెలు మరియు మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ఈనెల 26 నుండి జూలై 10 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి షేక్. జైనులాబ్దీన్ మాట్లాడుతూ వ్యవసాయశాఖలో పచ్చిరొట్టెలు అందు బాటులో ఉన్నాయని రైతులు పచ్చిరొట్టెలు వాడాలని కోరారు.అలాగే రైతులు సబ్సిడీలో టర్ఫలిన్ పట్టలు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు గడ్డి జొన్నలు, జింకు, జిప్సం, బోరాన్ కావాలని కోరారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎపిఎస్ఆర్‌టిసి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆటోలలో గాని ఇతర వాహనాల్లో గాని పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ అన్నారు. కనిగిరి ప్రాంతంలో మంగళవారం కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనాబేగం నేతృత్వంలో ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. రహదారుల పైన తరచు వాహన తనిఖీలు జరుగుతా యని ప్రయాణ సమయాలలో వాహనదారులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. హెల్మెట్ ధరించని వారికి, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారికి ప్రమాదలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది, ఎపిఎస్ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# చీకటి పాలన నుంచి చైతన్య యుగానికి ప్రజల గొంతు నొక్కిన ఎమర్జెన్సీ

### నేడు నరేంద్రమోదీ నేతృత్వంలో వెలుగు దిశగా దేశం

### ఎమర్జెన్సీకి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశంలో ఎమర్జెన్సీకి 50సంవత్సరాలు పూర్త యిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనాపరమైన అరాచకం నుంచి నేడు దేశం ప్రజాస్వామ్య విజయం వైపుగా సాగుతోం దని అన్నారు. 1975 జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో మరిచిపోలేని చీకటి రోజుగా పేర్కొ న్నారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకో వడానికి దేశ ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతూ ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అప్పటినుండీ ఇప్పటివరకు ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇవాళ అదే దేశం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పారదర్శకత, అభివృద్ధి, ప్రజల హక్కుల పరిరక్షణ దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక సవాళ్లను అధిగమించి భారత్ నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని తెలిపారు. ఎమర్జెన్సీ ఒక హెచ్చ రిక. ప్రజాస్వామ్యాన్ని రక్షించేం దుకు ప్రజల్లో చైతన్యం ఎంతో అవసరం, అని ఏలూరి అన్నారు. గతానికి బుద్ధి, భవిష్యత్తుకు బలమిచ్చే ఆత్మపరి శీలన ఇది. అలాంటి అరాచకాలను మళ్లీ తలపెట్టే పార్టీలు, నాయకులను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, అభివృద్ధి, పారదర్శక పాలనకు నిలయమైన బీజేపీని యువత మరింత బలపరచాలని కోరారు.

# ఘర్షణలకు కారకులైన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతుల కష్టాలను తెలుసుకుని ఓదార్చేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్ షోలో ఎవడైనా రాని తొక్కి పడేస్తామంటూ ఫ్లెక్సీలతో నినాదాలు చేపట్టి ఘర్షణకు కారకులైన యువ వైసీపీ నాయకులు సంగటి ఇసాక్, విసిపోగు రమేష్ లను మంగళవారం సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు అరెస్టు చేశారు. ఆ ఇరువురి వ్యక్తులు వెలిగండ్ల మండలం బొంతల కుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తులని చెప్పారు. జగన్ రోడ్ షోలో ఆ ఇరువురు వ్యక్తుల వల్ల ఘర్షణ వాతావరణం నెలకొందని పోలీసులు నిర్ధారించారు. అరెస్టు చేసిన ఆ ఇరువురు వ్యక్తులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జగన్ రోడ్ షో లో ఘర్షణకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు హెచ్చరించారు.



# పిహెచ్‌సి డాక్టర్‌గా సిరివెన్నెల బాధ్యతలు స్వీకరణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్:మండలంలోని చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా డాక్టర్ సి.హెచ్ సిరివెన్నెల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ విజయభాస్కర్ బదిలీపై ఒంగోలు రిమ్స్కు వేళ్ళాటంతో ఆయన స్థానంలో పల్నాడుజిల్లా కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ సి.హెచ్ సిరివెన్నెల చిన్నగంజాం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారినిగా బదిలీ రావాటం జరిగింది. వైద్యాదికారిగా భాద్యతలు స్వీకరింస్తున్న సందర్భంగా సిరివెన్నెలకు డాక్టర్ పి. సాయి శ్రీ చరణ్ సిబ్బంది పుష్పగుచ్చంతో స్వాగతం పలికి అభినందనలు తెలియ జేసారు. ఇ కార్యక్రమంలో డాక్టర్ పి.సాయి శ్రీచరణ్ ,హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి,104 డిఇఓ పోదిలి రాఘవ, హెచ్ వి ఉల్దరాణి, హెల్త్ అసిస్టెంట్ మురళి,ఏఎన్ఎమ్ లు,అశాలు పాల్గొన్నారు.

# చెంగాలమ్మ పాదాల వద్ద గురజాల

### సులూరుపేట చెంగాలమ్మ దేవస్థానంలో కుటుంబసమేతంగా దర్శనం

### ప్రత్యేక పూజల్లో గురజాల శ్రీనివాసులు ప్రజాపతి



పామూరు, మేజర్‌న్యూస్: సులూరుపేట చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ప్రముఖులు శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.గర్భగుడిలో పూజారుల మార్గదర్శకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కోరుకుంటూ సంప్రదాయ పద్ధతిలో శ్రద్ధా భక్తులతో పూజలు చేశారు.ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన గురజాల శ్రీనివాసులు ప్రజాపతి భక్తుల సౌకర్యాల విషయంలో దేవస్థానం యాజమాన్యం మరింత అభివృద్ధి వైపుకు అడుగులు వేయాలన్నారు.

## పొలం పిలుస్తోంది



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలో ఏర్పాటు చేసిన పొగాకు కోనుగోలు కేంద్రం నందు రైతుల నమోదు పక్రియ జరుగు తుందని కేంద్రం నందు నమోదైన రైతులు మార్క్ ఫైడ్ షెడ్యూలు ప్రకారం తమ పోగాకు ఉత్పత్తులను తిసుకువేళ్ళాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.చంద్ర శేఖర్ తెలిపారు. మంగళవారం మండలంలోని చింతగుంపల్లి మరియు కడవకుదురు గ్రామలలో మండల వ్యవసాయ అధికారి అర్.చంద్రశేఖర్ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఇ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేసారు.ఇ సందర్భంగా అమే మాట్లాడుతూ పోగాకు రైతులు రాబోయే సీజన్ లో ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న మరియు ఇతర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఇ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సంధ్య, కిషోర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీకి ఎంపికైన మండల విద్యార్థులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన తోట జయలక్ష్మి చవిటిపాలెం జడ్పీ స్కూల్‌కు చెందిన కొర్రపాటి విజయరాణి మక్కెన వారి పాలెం జడ్పీ స్కూలుకు చెందిన కలిశా ఉమర్, భాషఖాదర్ మస్తాన్ నాగ రాగాంచిత శివాజీలు ఎంపికైనట్లు ఎంఈఓ వీకోటేశ్వరరావు తెలిపారు

## డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

### పనుల్లో నాణ్యత లోపించకూడదు

### నగర కమిషనర్‌తో జనసేన కార్పొరేటర్లు భేటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని జనసేన కార్పొరేటర్లు నగర కమిషనర్ వెంకటేశ్వరరావును కోరారు. మంగళవారం కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్‌తో సమావేశం అయ్యారు. మున్సిపల్ యంత్రాంగం, జనసేన కార్పొరేటర్లతో కలిసి పలు అభివృద్ధిపై కమిషనర్ సమీక్షించారు. ప్రధానంగా డివిజన్లలో చేయాల్సిన అభివృద్ధి, జరుగుతున్న పనులు గురించి కార్పొరేటర్లు కమిషనర్‌తో చర్చించారు. రానుంది వర్షాకాలం కాబట్టి డివిజన్లలో చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని కమిషనర్‌ను కోరారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్లకు సూచించాని చెప్పారు. జనసేన కార్పొరేటర్లు చూసిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించారు.

## వైఎస్ షర్మిలకు రాయపాటి జగదీష్ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దక్షిణ భారతదేశంలో సుప్రీంకోర్టు బ్రాంచ్ రెండో పార్లమెంట్, అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ సివిల్ స్కోర్ రద్దు చేయాలని మా డిమాండ్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డిని కోరారు. మంగళవారం ఒంగోలు వచ్చిన షర్మిలను ఏపి విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలపై వినతి పత్రం అందజేశారు. దక్షిణ భారతదేశ సుప్రీంకోర్టు బెంచ్ ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరారు. 78 స్వతంత్ర భారతదేశంలో అన్యాయాన్ని గురైన దక్షిణ భారతదేశంలో అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉటుందని షర్మిల రెడ్డి తెలిపారు. షర్మిలను కలిసిన వారిలో దళిత జాగృతి రాష్ట్ర అధ్యక్షులు రబ్బవరపు ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాశం జిల్లా విద్యార్థి యువజన జయంతి ప్రధాన కార్యదర్శి బెంజిమెన్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# మాగుంటకు శుభాకాంక్షలు వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో శాలువాతో సత్కరించి మాగుంట అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు కార్డులను మంజూరు చేయాలి

### భూముల రీ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డులను మంజూరు చేసేలా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణ, ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, గృహనిర్మాణ, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో సమావేశమై రెవెన్యూ అంశాలకు సంబంధించి పిజిఆర్ఎస్ పెండింగ్, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డుల మంజూరు, రీ వెరిఫికేషన్ అఫ్ హౌస్ సైట్స్, హౌస్ సైట్ అప్లికేషన్స్, వాటర్ టాక్స్ కలెక్షన్, కోర్టు కేసుల పురోగతి, రీ సర్వే ప్రక్రియ, నిత్యావసర సరుకుల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మిప్రసన్న, కేసవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, పౌర సరఫరాల శాఖ డిఎం వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, వివిధ సెక్షన్స్ సుపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లరి మూకలపై నిఘా

### ఈవ్‌టీజింగ్, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడర్లపై పోలీసులు స్పెషల్ డ్రైవ్

### ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చిన డిఎస్పీ శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ఈవ్ టీజింగ్‌కి అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఒంగోలు టౌన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, కాలేజీలు, పాఠశాలల వద్ద పోలీసు బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈవ్ టీజింగ్ పాల్గొన్న 40 మంది యువకులను గుర్తించి, ఒంగోలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి, ఈ సందర్భంగా యువతకు ఈవ్ టీజింగ్ వల్ల వచ్చే నష్టాలు, భవిష్యత్తుపై ప్రభావం, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల పట్ల



అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని తెలిపారు. సోమవారం రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 20వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 12వాహనాలు డ్రంకెన్ డ్రైవింగ్, మిగిలిన 8 ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ కేసులలో సీజ్ చేయబడ్డాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో డిఎస్పీ ఒంగోలు ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, ఒంగోలు 1 టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు 2 టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సైలు సాంబ శివరావు, ఫణిభూషణ్, ఫిరోజ్, పున్నారావు, అజయ్, నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలి

### కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బిఎల్ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలకు సంబంధించి ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్సకాలపై మంగళవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారి చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని క్షేత్ర స్థాయిలో బిఎల్ఓలకు అవగాహన కల్పించడంతో పాటు ఓటర్ జాబితా రూపకల్పన, బిఎల్ఓ యాప్ నిర్వహణ, రేషనలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కచితంగా అమలు జరిగేలా ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలుత బిఎల్ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈఆర్ఓలకు, ఎఈఆర్ఓలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఒలు లక్ష్మిప్రసన్న, శ్రీ కేశవర్ధన్ రెడ్డి, ఈఆర్ఓలు కుమార్, సత్యనారాయణ, జిల్లాలోని ఎఈఆర్ఓలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కులోధారకుడు గానాల రామమూర్తి ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వ బ్రాహ్మణుల కులోద్దారకుడు విశ్వబ్రాహ్మణ జాతిని బీసీలో చేర్పించి జాతికి ఆశాకిరణం అయిన బ్రహ్మశ్రీ గానాల రామమూర్తి 89వ వర్ధంతి సందర్భంగా నగరంలోని పెద్ద మార్కెట్‌రోడ్‌లో గల రామమూర్తి గారి విగ్రహం వద్ద విశ్వ బ్రాహ్మణ సంఘాలు కమిటీ సభ్యులు అందరూ పుష్పమాలలతో ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీఎస్ బాబు, గానాల రామ్మూర్తి విగ్రహ కమిటీ ప్రతినిధి వేల్పురి రామారావు, అన్ని కమిటీల సభ్యులు విశ్వబ్రాహ్మణలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# స్వచ్ఛ గ్రామాలు మన లక్ష్యం: డిపిఓ కేఎల్ ప్రభాకర్‌రావు




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: స్వచ్ఛమైన, సుందరమైన గ్రామాలను తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పంచాయతీ రాజ్ అధికార యంత్రాంగం అందరూ స్వచ్ఛమైన, సుందరమైన గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యం గా సమన్వయం తో పనిచేయాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి కె.ఎల్.ప్రభాకరరావు చెప్పారు. మంగళవారం స్థానిక వి కన్వెన్షన్ హాల్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ – 2025 పై జరిగిన జిల్లా స్థాయి కార్యశాల లో డిపిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలు తీరు గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం రాబోతుందని, స్వచ్ఛత పై వివిధ అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి మార్కులు కూడా కేటాయిస్తారని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి మన గ్రామాలకి మంచి ర్యాంకులు సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మంచినీటి సరఫరా జిల్లా ఎస్.ఇ. అనంతరాజు మాట్లాడుతూ వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మాణం తో పాటు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, ఇంకుడు గుంతలు నిర్మాణం, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రణ చేయడం, బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలను రూపొందించడంలో ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. డి.డి.ఓ లు, డిఎల్పీఓ లు, ఎంపిడిఓ లు, డిప్యూటీ ఎంపిడిఓ లు,ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీర్లు, ఎం.ఆర్. సి లు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యశాల లో పాల్గొన్నారు.

## రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి ,బుద్దాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ లక్ష్మి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు నిమిత్తమై విత్తనాన్ని ఎంచుకునేటప్పుడు మేలైన రకాలను ఎంచుకోని, విత్తే ముందు మొలక శాతం పరీక్షించుకొని, విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. కౌలు దారులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అయ్యే పథకాలు వర్తించాలన్నా, అన్నదాతా సుఖీభవ పడాలన్నా, పంట నమోదు చేసుకోవాలన్నా కౌలు కార్డు తప్పనిసరి అని సూచించారు. రైతులు అందరూ తప్పనిసరిగా పంటల బీమా ఆగస్టు 15 వ తారీఖు లోపల రైతు సేవా కేంద్రాలలో లేదా కామన్ సర్వీసు సెంటర్లలో పంటల బీమాకి సంబంధించిన ప్రీమియం కట్టుకోవాలని, దానికి గాను పంట విస్తీర్ణానికి సంబంధించిన సర్టిఫికేట్ వ్యవసాయ సిబ్బంది దగ్గరనుంచి పొంది ఉండాలని సూచించారు. రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేసికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు బాజీ, గోపి ,రైతులు పాల్గొన్నారు.



## 'తాతా'ను పరామర్శించిన అన్నం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకొంటున్న మాజీ ఎంపీపీ ,టీడీపీ నాయకులు తాతా లీలావరప్రసాద్ ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలియజేసారు. పరామర్శించిన వారిలో పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ జగ్గయ్య, అయ్యప్ప ,గురపసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురం, కొట్టాలపల్లిలో పొలం పిలుస్తుంది




వెలిగండ్ల మేజర్ న్యూస్ మండలంలో హుస్సేన్ పురం, కొట్టాలపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తమ్మినేని. శిల్ప మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి తమ్మినేని శిల్ప మాట్లాడుతూ పంట సాగు పత్రాలు గురించి వివరించారు, పంట సాగు పత్రాలు తీసుకోవడం వలన రైతులకు విత్తనాలు తీసుకో వచ్చు అని వివరించారు అలాగే ఈ ఈక్రాప్ బుకింగ్, క్రాప్ ఇన్సూరెన్స్ అర్హులని వివరిం చారు. అన్నదాత సుఖీభవ గురించి తెలిపారు. అలాగే వెటర్నరీ ఏ హెచ్ ఏ లు మాట్లాడుతూ నట్టల నివారణమందులు ఆర్ఎస్కే లో అందుబాటులో ఉన్నాయని తెలి పారు. ఏపీ సీఎన్ అఫ్ సిబ్బంది మాట్లాడుతూ తొలకరి ముందుగా పొడి దుక్కుల కార్యక్రమం లో 9 రకాల నుంచి 30 రకాల వరకు విత్త నాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భాగ్యలక్ష్మి, వ్యవ సాయ వివో లు అధికారులు లు ఎస్.కె షారూక్, టి శిరీష ఏ హెచ్ ఏ లు ఎస్.కె యాసిన్ భాష ఎస్.కె రసూల్ అలాగే ఏపీ సి ఎన్ఎఫ్ సిబ్బంది వెలుగొండయ్య, శివ పార్వతి పాల్గొన్నారు. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## 104 సేవలు గ్రామీణులకు ఉపయోగం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే 104 వైద్య సేవలు వృద్ధులు,గర్భిణీలకు ఎంతో ఉపయోగకరమని మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రామకృష్ణ అన్నారు. కర్లపాలెం మండలం బుద్దాం గ్రామంలో రామకృష్ణ కల్చరల్ అసోసియేషన్ హాలు వద్ద 104 వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని 70 మందికి డాక్టర్ రామకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎం ఎల్‌పి హెచ్ ప్రియారాణి, ఏ.నాగేంద్రమ్మ,ఆశా కార్యకర్త కృష్ణవేణి పాల్గొన్నారు

## వేరుశనగను విత్తనశుద్ధి చేయాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.వేరుశనగ పంటను సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని ఏ డి ఏ లక్ష్మీ అన్నారు. కర్లపాలెం మండలంలోని యాజలి లోని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనేషన్ లో ఉచిత వేరుసెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంను ఏ డీ ఏ లక్ష్మీ,వ్యవసాయ అధికారి సుమంత్ పరిశీలించారు. ఉచిత వేరుసెనగ విత్తనాలు సేకరించే రైతులు తప్పని సరిగా విత్తన శుద్ధి చేసి సేకరించాలన్నారు. విత్తనాలు వేసిన పొలాలను విలేజ్ అగ్రికల్చర్ అసిటెన్స్ లు పరిశీలించి తగు జాగ్రత్తలు గురించి వివరిస్తారన్నారు. రైతులు పంట పొలంలో సమస్యలు వస్తే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

## ఏడాదిలో 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని దినాలు ఏడాదికి 100 నుండి 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల. ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గురవారెడ్డిపాలెంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లిన సందర్భంలో కూలీలు వ్యవసాయ పనులన్నీ పూర్తిగా అయిపోయాయని, ప్రస్తుతం ఉపాధి హామీ తప్ప మరొక పని లేదని, గ్రామంలోని పేదలంతా ఈ పని చేస్తున్నామని తెలిపారు. కొన్ని కుటుంబాల్లో ముగ్గురు నలుగురు ఉన్నందున వందరోజుల పని దినాలు ఆ కుటుంబాలకు 25 రోజులకే అయిపోయాయని, తమకు వేరే పని ఏమీ లేనందున తమ జీవనం సాగాలంటే ఉపాధిహామీ పనులు 200 రోజులకు పెంచాలని వారు కోరారు. గత రెండు నెలలుగా చేసిన పనికి వేతనాలు ఇవ్వలేదని రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతికే తమకు నెలలు తరబడి వేతనాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులతో గ్రామీణ ప్రజలకు పని దినాలు క్రమంగా కుదించ బడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పాలేటి ఆనందరావు పాల్గొన్నారు.

## సొంత మండలాల్లోనే పోస్టింగ్ ఇవ్వాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: సొంత మండలాలలో పోస్టింగుకు అవకాశం కల్పించాలని కోరుతూ అద్దంకి మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల వద్ద మంగళవారం నిరసన తెలియజేసిన అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందించారు. సచివాలయ ఉద్యోగులైన తాము 2019 నుండి ఈ మండలములో విధులు నిర్వహిస్తున్నా మని గ్రామస్థాయిలో తమకు కేటాయించిన హోదా ప్రకారం విధులను తూచ తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. 6 సంవత్సరముల సర్వీసు కాలము ముగిసినను, నేటికి ప్రభుత్వం తమకు తగు ప్రమోషన్ కల్పించియుండలేదన్నారు. ఇటీవలి ప్రభుత్వం తీసుకొచ్చిన రేషనలైజేషన్ లో భాగముగా రెండు లేదా మూడు సచివాలయములు కలిపి ఒక క్లస్టర్ చేసియున్నారు. ఇందువలన క్షేత్రస్థాయిలో పలు రకాల అధికారులకు పని వత్తిడి తీవ్రంగా పెరుగుతుందన్నారు. కానీ గ్రామస్థాయి ఉద్యోగులం అయిన తాము గృహాలకు దూరంగా వేరే మండలాలలో పనిచేయుటకు తీవ్ర వత్తిడి మరియు ఆర్థిక భారం అధికంగా ప్రభావం చూపుతుంది. కావున గ్రామ సచివాలయ ఉద్యోగులకు సొంత మండలాలలో పోస్టింగ్ అవకాశం కలిపించాలని కోరారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయ శ్రీ అన్నారు. కర్లపాలెం ప్రాథమిక మోడల్ పాఠశాల కి నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలకు ఆ పాఠశాల సిబ్బంది వారికి స్వాగతం, వీడ్కోలు సభను నిర్వహించారు. ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు, కే . విమలమ్మ, డి ఎల్ ప్రసన్నలక్ష్మి, ఎం ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు సాగు చేయవద్దు



అద్దంకి మేజర్ న్యూస్: రైతులు ఈ ఏడాది పొగాకు సాగు చేయవద్దని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గోవాడ మరియు చిన కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ గత సంవత్సరం పొగాకు సాగు ఎక్కువగా కావడంతోపాటు పంట దిగుబడి కూడా ఎక్కువ అయినందున ధరలు తగ్గి రైతులు ఇబ్బంది పడుచున్నారన్నారు. రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నదని, మళ్ళీ ఈ సంవత్సరం పొగాకు సాగు చేయాలని కొన్ని కంపెనీ లు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు మా దృష్టి కి వచ్చిందని, గత సంవత్సరం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం పొగాకు సాగు చేయవద్దని సూచించారు. పొగాకు కు ప్రత్యామ్నాయం గా మొక్కజొన్న, మరియు అపరాలు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులు పంట సాగు ధృవీకరణ పత్రాలు ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు వద్ద పొందాలని, భూమి లేని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ రైతులు పుట్టా సాంబశివరావు, మాకినేని ఏడుకొండలు, ధూళిపాళ్ల.రామచంద్రరావు, నరిశెట్టి రమేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మండల ఏవో ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది

వేటపాలెం, మేజర్‌న్యూస్: చల్లారెడ్డిపాలెం-2 మరియు పుల్లారిపాలెం రైతు భరోసా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ పచ్చిరోట్ట విత్తనాలు, జనుము, జీలుగ విత్తనాలు వేసి పూతదశలో నేలను కలియదున్నడం వలన భూసారం పెంచుకోవచ్చుని రైతులకు తెలియజేసారు.వేరుశనగ లో ట్రైకోడెర్మ విరిడి ఆవశ్యకతను తెలియజేసారు.ట్రైకోడెర్మ్ విరిడిని వేరుశనగ లో విత్తన శుద్ధి కొరకు,నేలను దున్నిన తర్వాత పశువుల ఎరువు తో కలిపి చల్లుకోవడం ద్వారా మరియు పైపాటుగా వేసుకోవటం ద్వార విత్తనం ద్వార వచ్చే మరియు, నేల ద్వార సంక్రమించే వ్యాధులను అరికట్టుకోవచ్చని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ సరిత, ఏఇఓ మున్నంగి జస్వంత్ ఇశ్రా, గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోతి, కుసుమ మరియు రైతులు పాల్గొన్నారు.

## నాటుసారా, మత్తు పదార్థాలు ప్రాణాంతకాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈ. ఎస్. టి.ఎఫ్. మార్కాపురం ఎస్సై.. ఎం. వెంకటరెడ్డి. వారిసిబ్బందితో కలిసి పెద్ద కొర్రపోలు. గ్రామాలలో దాడులు నిర్వహించగా ఎటువంటి కేసులు లభించలేదు. తదితర ప్రాంత ముద్దాయిలకి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. పెద్ద మంతనాల గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు నాటు సారా పై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైంది. తదుపరి దోర్నాల గ్రామంలో మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ ధరలను తనిఖీ చేయడం జరిగింది. మద్యం దుకాణాల యజమానులు తప్పనిసరిగా ఎమ్మార్పీ ధరలకే మద్యం సీసాలు విక్రయించాలని. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సమయం పాలన పాటించాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేకరించరాదని హెచ్చరించడ మైనది. గ్రామంలోప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట రెడ్డి ఆధ్వర్యంలో నాటు సారా, మత్తు పదార్థాలు వాడకం, అమ్మకంపై మంగళవారం అవగాహన కల్పించారు. నాటు సారా ప్రాణాలకు హాని చేస్తాయని, గ్రామ ప్రజలు ఎవరూ కూడా నాటు సారాయి తయారు చేయడం, సేవించడం అమ్మకం చేయకూడదని, చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో పశువులకు నిర్వహించే వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి షేక్ తహ అన్సారీ అన్నారు. కర్లపాలెం పశువైద్యాధికారిగా బదిలీ పై వచ్చి ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అన్సారీని బీజేపీ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా మర్యాదపూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహ అన్సారీ మాట్లాడుతూ జూన్ 26 నుంచి జులై 10 వరకు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30 వరకు నీలి నాలుక వ్యాక్సిన్ చేస్తున్నట్లు తెలియజేసారు. సాధారణ బదిలీలలో బాగంగా నెల్లూరు జిల్లా ఏ ఎస్ పేట మండలం నుంచి కర్లపాలెం వచ్చినట్లు తెలిపారు.ఈ డాక్టర్ కార్యక్రమంలో కోటేశ్వరరావు,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లిలో పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని యడవల్లి మరియు గంటవాని పల్లి గ్రామా లలో వ్యవసాయ శాఖ వారు పొలం పోలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, బత్తాయి మరియు కూరగాయలు పంటలను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులు గురించి, సూక్ష్మ పోసకాల లోపల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న భూసారా పరిరక్షణ పథకం, అన్నదాత సుఖీభావ-పిఎం కిసాన్., ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, కౌలు రైతులకు సి. సి. ఆర్ .సి. కార్డులు పొందే విధానం సి .సి .ఆర్ .సి.కార్డుల వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే ఏపీ. సీ. ఎన్ .ఎఫ్. పథకం కింద రైతులకు పి ఎం డి ఎస్ కిట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఈఓ . చైతన్య కుమార్, ఏపీ సీ ఎన్ ఎఫ్. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఘన సన్మానం



బేస్తవారిపేట మేజర్ న్యూస్: బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డి బదిలీపై రాజుపాలెం వెళుతున్న డాక్టర్ కి మోక్షగుండం ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘన సత్కారం చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రోగులకు చేసిన సేవలు గురించి వివరించారు. మండల పరిషత్ నిధులనుండి అవసరమైన నిధులు కేటాయించేదానికి సిద్ధంగా ఉండామన్నారు. మోక్షగుండం సర్పంచి ఆవుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి వచ్చిన తర్వాత ఆరోగ్య కేంద్రానికి రోగులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి చికిత్స చేయించుకుంటు న్నారన్నారు. డాక్టర్ వికాస్ మాట్లాడుతూ డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డికి పూలమాలలు శాలువా లతో ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ నుండి బదిలీపై వెళ్లడం నాకు కూడా చాలా బాధాకరంగా ఉందని తప్పని పరిస్థితులలో వెళ్ళవలసి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షగుండం పిహెచ్సి వైద్యాధికారి రజిత భాను. రాజుపాలెం వైద్యాధికారి మీర్జా. యు డి సి గణేష్ ఎం పి హెచ్ ఎ ఫిమేల్ సావిత్రి హెచ్ ఇఓ నాగేశ్వరరావు రహమతుల్లా రాధాకృష్ణ ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఫుట్ బాల్ ఫర్ గర్ల్ చిల్డ్రన్' ప్రాజెక్ట్ ప్రారంభం



బేస్తవారిపేట మేజర్‌న్యూస్: హెూత్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్విస్ అకాడమీ అభివృద్ధి సంస్థ స్విట్జర్లాండ్ వారి సహకారముతో మండలంలోని గలిజెరుగుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 30 మంది బాలికలకు "ఫుట్ బాల్ ఫర్ గర్ల్ చిల్డ్రన్" ప్రాజెక్ట్ ను ప్రధానోపాధ్యాయులు ఎస్ బీవీఆర్ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచి ఇండేల వెంకట నారాయణరెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. అనంతరం సర్పంచి అధ్యక్షతన జరిగిన సభలో ప్రదానోపాధ్యాయులు మాట్లాడుతూ ఫుట్ బాల్ ను సాకర్ అని కూడా పిలుస్తారని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఫుట్ బాల్ క్రీడ దోహదం చేస్తుందని తెలిపారు.15 సంవత్సరాలు లోబడిన విద్యార్థినీ విద్యార్థులకు ఈ క్రీడ మంచిదన్నారు. సంస్థ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని విద్యార్థినిలను ఫుట్ బాల్ క్రీడకి ఎంపిక చేయుడం సంతోషకరమన్నారు. సంస్థ తరపున ఆట వస్తువులు, దుస్తులు, బూట్లు అందజేయటము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఓసీహెచ్ నరసింహులు, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు వరధారెడ్డి, కోచ్ అజయ్, వార్డెన్ వి. విజయకుమారి, సంస్థ కోశాధికారి ఓబయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థినికి అభినందనలు




సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 581 మార్కులు సాధించి నూజివీడు ట్రిబుల్ ఐటికి ఎంపికైన బత్తినియశస్వి అను విద్యార్థినికి పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థిని యశస్విని ఘనంగా సన్మానించి పదవతరగతి పరీక్షల్లో మంచిప్రతిభ కనబరచి ట్రిబుల్ ఐటి సీటు సాధించి గ్రామానికి,పాఠశాలకు ఉపాధ్యా యులకు మంచిపేరు తీసుకువచ్చినందుకు మరింత ఉన్నతస్థాయిలో రాణించాలని విద్యా ర్థినికి ప్రత్యేకంగా అభినందనలు తెలువుతు న్నట్లు అన్నారు.ఈసందర్భంగా విద్యార్థిని యశస్వినికి పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు జె.నిర్మల 5000 గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు ఏ.రామకృష్ణం రాజు 2000 మొత్తం 7000 రూపాయలు విద్యార్థిని యశస్వినికి అందజే శారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముడివేముల, ఉమ్మడివరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలోని ముడవేముల మరియు ఉమ్మడివరం గ్రామాలలో మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారురి అయినటువంటి బి.సంగమేశ్వర్ రెడ్డి గారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు కార్డును తప్పనిసరిగా చెప్పించుకోవాలని, దానికి యజమాని యొక్క ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్కు మరియు కౌలు దారుని యొక్క ఆధార్ కార్డు ను తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు వద్దకు వచ్చి అప్లై చేసుకోవాలని మరియు ప్రధానమైన పంటలు వేసే ముందు తప్పనిసరిగా పచ్చి రొట్టె ఎరువులు వేసుకొని రసాయన ఎరువులు యొక్క వాడకాన్ని తగ్గించాలని, మట్టి పరీక్ష చేపించుకోవడం వలన భూమిలో ఉండే పోషక వివరాలను తెలుసుకోవచ్చని, తద్వారా పంటలను వేసుకొని అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహా యకులు డి లక్ష్మణ్ నాయక్, యోగి రెడ్డి, మంత్రు నాయక్ మరియు రైతు సోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.



## మండల వైసిపి అధ్యక్షుడిగా పోరెడ్డి చెంచిరెడ్డి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోరెడ్డి చెంచిరెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా చెంచిరెడ్డి మాట్లాడుతూ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన నియోజక వర్గ వైకాపా ఇంచార్జి అన్నా రాంబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి అన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు తొలుత ఇప్ప టివరకు ఈ గ్రామంలో ఇంటి పనులు బకాయిలు రసీదు లను పలు సంబంధించిన రికార్డు రిజిస్టర్ లను ఓచర్ల ను బ్యాంకులకు సంబంధించి పలు కాగితాలను రికార్డులను పరిశీలించారు ఈ గ్రామంలో శానిటేషన్ లో ఎంతవరకు చేపడుతున్నారు వాటి వివరాలు సేకరించారు. అంతా బాగా నే ఉందని పంచాయతీ కార్యదర్శి అంజనీ కుమార్‌కు అభి నందించారు.

## మద్యం సేవించి మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

టంగుటూరు మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామానికి చెందిన ఉని మెదల కామేశ్వరరావు మద్యం సేవించి జరుబుల సుబ్బారావు పట్ల అసభ్యకరంగా బూతులు తిడుతూ అతని కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించి వారిద్దరిని చంపుతానని బెదిరించి నాడు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వి నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేశారు. అనంతరం కామేశ్వరరావు ని అరెస్టు చేసి సింగరాయ కొండ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ కామేశ్వరరావుకు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. రిమాండ్ లో ఉన్న కామేశ్వరరావు ని జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ కె.మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోరావారి పల్లి గ్రామంలో సోమ వారం రాత్రి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం మరియు ఆటో డ్రైవర్లు ప్రయాణికులకు కౌన్సెలింగ్ నిర్వహించిన హనుమంతునిపాడు ఎస్సై కె మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో గుర్తు తెలయని వ్యక్తులు యాప్ ద్వారా మోసాలు చేయడం జరుగుతుంది సకాబట్టి ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు అనంతరం ఈ చలానా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పాలేటిపాడు, తమాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని పాలేటి పాడు తూమాడు గ్రామాలలో పొలం పిలుస్తుందని కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రైతులు సాగు చేసిన పంటలో యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం మిరప ఎండ బెట్టు పద్ధతిలో రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన సందర్భంగా తెలిపారు.



## కరేడు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి విజయకుమార్,మండ ల ఉద్యానశాఖాధికారి విశాల్ పాల్గొన్నారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంగా అలగాయపాలెం,టెంకాయ చెట్ల పాలెం ప్రాంతాల్లో వేరుశనగ పంట వేయడం జరిగిందని,వేరు శనగ విత్తనాలు విత్తుకోవడంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.రైతులు నేలలు కేంద్రీయ కర్బనాన్ని పెంచే విధంగా కృషి చేయాలని,వేరుశనగ పంటలు విత్తనశుద్ధి,విత్తిన వెంటనే కలుపు నివారణ చర్యలను గురించి తెలిపారు. విశాల్ మాట్లాడుతూ కూరగాయ పంటలకు రైతులు అధిక ప్రాధా న్యత ఇస్తున్నారని, కూరగాయల తోపాటు పూలు,పండ్ల పంటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఉద్యాన శాఖలో వివిధ రకాల పథకాల గురించి రైతులకు వివరిం చారు.రైతులు వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటగా పసుపు,అల్లం వంటి పంటలను సాగు చేయాలని,రైతులకు సాంకేతిక పరమైన సమస్యలు ఉంటే తాము అందుబా టులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ భాష, కరేడు పంచాయతీ వ్యవసాయ సహాయకులు వంశీ కృష్ణ,మానస,ప్రియదర్శిని,రైతులు పాల్గొన్నారు.

## వీరభద్రపురంలో పొలం పిలుస్తోంది



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం, మొగుళ్లపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖలు సంయుక్తంగా మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లోని సచివాలయాల్లో రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి కె నీరజ సమావేశం నిర్వహించారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో సాగు చేయనున్న పంటల గురించి, భూసారము, అందులో పోషకాల గురించి వివరించారు. ఆర్గానిక్ కార్బన్,నైట్రోజన్, ఫార్మాడ్ మెన్యూర్,వర్మీ కంపోస్ట్ మొదలగు పోషక విలువల గురించి తెలిపారు. విత్తన శుద్ధి చేసిన విత్తనాలు విత్తుకోవడం వల్ల వచ్చే లాభాలను చెప్పారు. ప్రధాన పంటలలో అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయము పొందుతూ మంచి దిగుబడి వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వీరభద్రాపురం రైతు కె వెంకటేశ్వర్లు సాగు చేసిన వంగ పంటను పరిశీలించారు. పంటలో కాయ తొలుసు పురుగుకి దశపరిని కషాయం ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పొట్టయ్య,సిబ్బంది ధనేశ్వర్ నాయక్. మద్దయ్య,కె.రమేష్ బాబు, ఎస్ జాషువ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ మహామేళా కరపత్ర ఆవిష్కరణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల కేంద్రంలో మాదిగ మహామేళా కరపత్రం మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న యమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలేం రాజ్ మాదిగ కరపత్రాలను ఆవిష్కరించారు. జూలై 7 న జరుగు మాదిగ మహామేళా జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ మహామేళా ఒంగోలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఆడిటోరియంలో జరుగును అని తెలిపారు. హెచ్ సి యం కాలేజీ వద్దనుండి భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి యమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రాహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పీటర్ మాదిగ,జయరాజ్ మాదిగ,నాగరాజు మాదిగ,సుం దరయ్య మాదిగ, చిన్నబాబు, ఎలీషా,రామయ్య,బద్రి,యేసేబు,తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో పొలం పిలుస్తుంది



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం హాజీపురం గ్రామపంచాయతీలో ని రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులతో సమావేశమై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు ఏ డి ఏ ఇ వి రమణ,మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ఏ ఈ ఓ గోపికృష్ణ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది కావున రైతు తొలకరి చినుకులు పడిన వెంటనే రైతులు లోతైన దుక్కులు దున్ని తర్వాత గెట్ల పైన చెత్తను తొలగించాలని, అలాగే వర్షం పడిన రెండు రోజుల తర్వాత రాత్రుల యందు మంటలు వేయుట చేయవలెనని కోరారు. తద్వారా చీడపీడలు సహజంగా నివారించబడతాయని తెలిపారు. అలాగే పచ్చ రొట్టె విత్తనాలు రాయితీపై కలవని తెలిపారు. అలాగే కౌలుదారు కార్డులు, అన్నదాన సుఖీభవ, పీఎం కిసాన్ ఈ కేవైసీ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు గాయం సుబ్బయ్య గ్రామ రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వ పాలనపై బిజెపి విస్తృత ప్రచారం



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11సంవత్సరాల పరిపాలనపై సంకల్ప్ సేసిద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిఎస్ పురం పట్టణంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ,మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం అధ్వర్యంలో బిజెపిశ్రేణులు కరపత్రాలు పంచి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన 11సంవత్సరాల్లో దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందించి ప్రపంచంలో ప్రజాసంక్షేమ ప్రభుత్వంగా పేరుగాంచినట్లు అదేవిధంగా సాహసోపేత నిర్ణయాలు తీసుకుని ప్రపంచస్థాయిలో గుర్తింపు పొంది అగ్రదేశాలలో ఒకటిగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషిచేసినట్లు రాష్ట్రాభివృద్ధికి తనవంతు సహకారం అందించి రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధికి దోహదపడుతున్నట్లు ప్రతిఒక్కరు వికసిత్ భారత్ లక్ష్యంగా విజన్ 2047కు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్లవెంకటసత్యం,బాజం చినసుబ్బయ్య,మన్నేపల్లి మాల్యాద్రి, బిజెపి మహిళానేత వార్డుమెంబర్ ఇండ్ల ధనలక్ష్మి, స్థానిక కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు



బేస్తవారిపేట మేజర్‌న్యూస్: బేస్తవారిపేట స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి 570 మార్కులతో పాస్సై,ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సిద్ధయ్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం శ్రీదేవి మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచిగా చదివి ట్రిపుల్ ఐటీలో మంచి మార్కులు సాధించి, ఉన్నత శిఖరాలు చేరాలని, కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందనలు తెలియజేశారు.

## సిసి బ్రహ్మయ్యను పరామర్శించిన దళిత సంఘ నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: కోరేసిపాడు మండలంలో వెలుగు సీసీగా పనిచేస్తున్న నూకతోటి బ్రహ్మయ్య ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు ఆయన ను దళిత సంఘం నాయకులు గర్నేపూడి పూడి ప్రేమ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఆయనమాట్లాడుతు ప్రమాదంలో వైద్యం అందించి ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అట్లాగే పి. ఎఫ్, తోపాటు ఆర్థికంగా ఆదుకోవాలని దళిత సంఘాలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం ఇర్మియ తదితరులు పాల్గొన్నారు


## నేడు స్పెషల్ గ్రీవెన్స్ డే



ఉలవపాడు; మేజర్‌న్యూస్: ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం10 గంటలకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తహశీల్దార్ కె శ్రీనివాసరావు మంగళవారం తెలి పారు. మండల పరిధిలోని ప్రజలు గ్రీవెన్స్ లో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

# బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

## ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన బాలికలకు జ్ఞాపికలు



పంగులూరు,మేజర్‌న్యూస్: ఉన్నత విలువలతో కూడిన విద్యబోధన ద్వారానే విద్యార్థులు సమాజంలో ఉన్నతంగా ఎదుగుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడిశెట్టి అనిత అన్నారు. ఎస్ ఆర్ జెఆర్‌వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమంజులూరు, నుండి ఇటీవల బదిలీలలో బదిలీ కాబడిన ఉపాధ్యాయులు బత్తుల రామకోటిరెడ్డి బి.వి.ఆర్ ప్రసాద్, గోరంట్ల స్వాతి వి.శ్రీనివాస్ వై.శ్రీనివాస్ కె.కపూర్, కె.నాగరాజులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడిశెట్టి అనిత సారథ్యంలో పాఠశాలలో వీడ్కోలు సభ నిర్వహించారు. గ్రామ నాయకులు చింతల సహదేవుడు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోలి సంధ్యారాణిగా సమక్షంలో ఘనంగా శాలువా, జ్ఞాపకలతో సత్కరించారు. కొండమంజులూరు పాఠశాలలో పనిచేసిన కాలంలో మంచి కృషి చేసి ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందేటట్లుగా తర్ఫీదు ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయుల సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ లో సీట్లు పొందిన బాలికలు బత్తులవేదశ్రీ,ఎండ్లూరి సుమనశ్రీ, పంచుమర్తి భవ్యశ్రీల విద్యా భవిష్యత్తు అత్యంత ప్రకాశవంతంగా వృద్ధి చెందాలని ఆశీస్సులు అందజేస్తూ వారికి ప్రశంసాపూర్వక జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమకుర్తి గ్రానైట్స్‌లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### అధిక లోడ్లతో వెళుతున్న లారీలను నియంత్రించాలి

### జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌కు బిజెబిడబ్ల్యుసి వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం రామతీర్థం ఏరియా నుండి పరిధిని మించి బిల్లులు లేకుండా అధిక లోడులతో వస్తున్న గ్రానైట్ లారీలను కరికట్టాలని, అమ్రాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా బిల్లింద్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శివరామ్ ప్రసాద్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిని అందజేశారు. వినతిలో చీమకుర్తి మండలంలోని రామతీర్థం, మర్రిచెట్లపాలెం తదితర ప్రాంతాల నుండి 1, పొదిలి వైపు, 2 మార్కాపురం వైపు,3 దర్శి వైపు 4, చెన్నై వైపు నిత్యం దాదాపుగా 8 వందల నుంచి 9 వందల లారీలు ఇందులో కొన్ని కంకర లారీలు, కొన్ని రామాయపట్నం పోర్టుకు రాళ్ళు తోలే లారీలు, కొన్ని లారీలు గ్రానైట్ రాళ్లు తరలిస్తుంటారు. ఇందులో టిప్పర్లు, టారాస్‌లు, ట్రాలీలు, కంటైనర్లు ఉంటాయి. అయితే ఈ లారీలలో వేయవలసిన బరువుకన్నా అదనంగా అనగా ఉదహరణకు 10 చక్రాల టిప్పర్ కు 25 టన్నులు వేయవలసి ఉండగా 45 టన్నులు, 12 చక్రాల రాస్ టిప్పర్ కు 30 టన్నులు వేయవలసి ఉండగా 55 టన్నులు వేస్తారు. అధికారులకు తెలిసినా కూడా మౌనంగా ఉన్నారు. ఇటువంటి అక్రమాలను ప్రోత్సహిస్తున్న అధికారులపైన, అధిక లోడులు తరలిస్తున్న లారీ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థినులు సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్సై



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రస్తుత సమాజంలో బాలికలు తమసంరక్షణకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ విద్యార్థినులకు సూచించారు.మంగళవారం సిఎస్ పురం కెజిబివి విద్యార్థినులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ మీద యస్ఐ వెంకటేశ్వరనాయక్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా యస్ఐ మాట్లాడుతూ సమాజంలో బాలికలు తమసంరక్షణకు సంభందించి జాగ్రత్త వహించాలని ఎటువంటి ప్రతికూల సంఘటనలు జరిగినపుడు ధైర్యంగా ఉండి తిప్పికొట్టాలని అత్యవసర ఆపద సమయాల్లో పోలీసువారికి సమాచారం అందించాలని సూచించారు. అంతేకాకుండా పురుషుల ప్రలోభాలకు లొంగకుండా దూరంగా ఉండాలని మత్తుపదార్థాలకు బానిసలు కారాదని సెల్ ఫోన్ వినియోగించరాదని పాఠశాల ఆవరణలో ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయ సిబ్బందికి తెలియజేయాలని తమఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో రాణించాలని యస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వరనాయక్, కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

## రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి

ముండ్లమూరు మేజర్‌న్యూస్ రైతులందరూ భూసార పరీక్షలు చేసుకుని అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారి తిరుమల్ రావు కోరారు. ముండ్లమూరు మండలంలో వేముల, వేముల బండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమల రావు మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు అనుగుణంగా ఎరువులు వాడాలని అదేవిధంగా పచ్చిరొట్ట విత్తనాలు అయిన జిలుగులు, జనులు చల్లుకోవాలని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంపిణీ చేసే పీఎం డి. ఎస్ కిట్స్ ( 22 రకాల విత్తనాలుహ 10 కేజీల ప్యాకెట్టు దీని ఖరీదు 550 )ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ యొక్క పీఎండ్స్ కిట్స్ పొలంలో చల్లుకొని నేల సారవంతం పెంచాలని కోరారు. అదేవిధంగా అర్హులైన కాలు రైతులందరూ సంబంధిత విఆర్వో ని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సర్పంచ్ జి ఆదెమ్మ , గ్రామ వ్యవసాయ సహాయకులు విజయనిర్మల, తిప్పేస్వామి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సొంతం మండలాల్లోనే బదిలీలు చేపట్టాలి

ముండ్లమూరి మేజర్‌న్యూస్: ప్రభుత్వం చేపట్టినటువంటి సచివాలయం ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో, చాలీచాలని జీతాలతో సుదూర ప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వహించడానికి కష్టతరం అవుతుందని, సొంత మండలాల్లోనే బదిలీల చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు మాదిరిగానే గ్రామీణ మండలాల్లో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులకు కూడా సొంత మండలాల్లో బదిలీలు చేపట్టాలి అనే ప్రధాన డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధానంలో భాగంగా మంగళవారం ముండ్లమూరు ఎంపీడీవో జనార్ధన్ ని కలిసి వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటిదినపత్రిక సూర్యకథనానికి స్పందన

### మంచినీటి బావి శుద్ధీకరణకు చర్యలు



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలకేంద్రమైన సిఎస్ పురం పంచాయతీకి సంభందించి మంగళవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన పంచాయతీ నిర్లక్ష్యం కలుషితంగా నీరుకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం ఉదయం మంచినీటిబావిలోని వ్యర్థపదార్థాలు తొలగించి నీరు పరిశుభ్రంగా ఉండటానికి బ్లీచింగ్ పౌడర్ వేసి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా నీటిని శుభ్రంచేశారు.ఈసందర్భంగా కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి,మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంచినీటిబావి నందు నీటిని కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇ,పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్లు అంతేకాకుండా 15వ ఆర్థికసంఘం నిధులు లేదా మండల పరిషత్ నిధులను వెచ్చించి వెంటనే ఇనుపజాలీ ఏర్పాటుచేసి నీటిని కలుషితం కాకుండా శుభ్రంగా ఉండేలా చూస్తామని తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రత్యేకశ్రద్ధ వహించి పరిష్కారం అయ్యేలా చూస్తున్న సూర్యదినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు పట్టణ ప్రజలు అన్నారు.

## వైసీపీ నగర పంచాయతీ అధ్యక్షునిగా సానికొమ్ము



పొదిలి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయతీ అధ్యక్షులుగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఆ మెరకు మంగళవారం నియామక ఉత్తర్వులను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైకాపాజిల్లా ఇన్చార్జి, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సానికొమ్మును అభినందించిన నాయకులు.నగర పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, పొదిలి,కంభం మాజీ ఏఎంసీ చైర్మన్లు జి శ్రీనివాసులు, వై వెంకటేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన రైతుల ఖాతాలో సుఖీభవ నిధులు

టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని అర్హులైన రైతుల ఖాతాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుఖీభవ పథకానికి సంబంధించి నిధులు జమ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి, యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం, జయవారం గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వారు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి లబ్ధిదారుల జాబితా గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర అందుబాటులో ఉన్నదని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వంరూ, 5000, కేంద్ర ప్రభుత్వంరూ, 2000 మొత్తంరూ, 7000 అర్హులైన రైతులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు పచ్చిరొట్ట, జనుములు విత్తనాల అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు తమ గ్రామంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ధనలక్ష్మి మాట్లాడుతూ పశువుల భీమా పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నాయుడుపాలెం సర్పంచ్ రవికుమార్, పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్, పలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ డిఈఓని సన్మానించిన ఆల్ఫా సిబ్బంది



పొదిలి, మేజర్‌న్యూస్: నూతన డిప్యూటీ డిఈఓగా నియమితులైన పొదిలి మండల విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం ఆల్ఫా ప్రిన్సిపాల్ వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల ఓకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వేల్పుల వెంకట్, కెల్లంపల్లి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

పొదిలి, మేజర్ న్యూస్: ప్రైవేట్ పాఠశాల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలో ఏ విద్యార్థికి కష్టమొచ్చినా తాను ఉన్న అంటూ విద్యార్థులు తల్లిదండ్రులకు భరోసానిచ్చారు.

